# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 217, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -02 - డిసెంబర్ - 2024

Published From, Srikakulam : Circulated at,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool , Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## పెంగల్ ఎఫెక్ట్ :
## ఏపీలో అతి భారీ వర్షాలు-ఆందోళనలో రైతన్నలు



విజయవాడ : ఏపీకి రానున్నరెండు, మూడు రోజుల్లో భారీ వర్ష సూచన. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఆదివారం మధ్యాహ్నం తమిళనాడులోని కారై కాల్ దగ్గర తీరం దాటుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది.

## సింగపూర్ లో భార్య మాట
## భారతీయుడికి జాక్ పాట్ : మిలియనీర్ అయ్యాడు...




న్యూఢిల్లీ : సింగపూర్ లో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి లక్కీ డ్రాలో 1 మిలియన్ డాలర్లు (రూ.8 కోట్లకు పైగా) గ్రాండ్ ప్రైజ్ గెలుచుకుని ఓవర్ నైట్ మిలియనీర్ గా మారాడు. ఈ విజయానికి కారణం అతడి భార్యనే. ఎందుకంటే, ఆమె కోరిక మేరకు అతడు తన భార్య కోసం 3 నెలల క్రితం బంగారం

మిగతా..2లో

## రిలీజ్ కోసమా..?
## నారా లోకేష్ తో హీరో మంచు విష్ణు భేటీ..



### కేవలం సినిమా పరిశ్రమ అంశాలపైనా?

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌తో సినీ నటుడు మంచు విష్ణు ఇటీవల సమా వేశమ య్యారు. ఈ విషయాన్ని మంచు విష్ణు

మిగతా..2లో

## సీఎం ఎవరు : డిసెంబరు 5న కొలువుతీరనున్న 'మహాయుతి' సర్కారు..



### సీఎంగా ఆయనకే ఛాన్స్!

మహారాష్ట్ర : మహారాష్ట్ర సీఎం పదవిపై ఇంకా ఉత్కంఠ వీడలేదు. ఈ కీలకమైన పదవి బీజేపీకి దక్కడం ఖాయమైంది. అయితే దేవేంద్ర ఫడ్నవిస్‌తో పాటు బీజేపీ నేతలు మురళీధర్, వినోద్ తావ్డే, రాధాకృష్ణ విఖే పాటిల్ వంటి నేతలు సీఎం రేసులో ఉన్నారని తెలుస్తోంది. అయినప్పటికీ తదుపరి సీఎం అయ్యే ఛాన్స్ మాత్రం ఫడ్నవిస్‌కే ఎక్కువగా ఉందని సమాచారం. ఎందుకంటే.. ఫడ్నవిస్ గతంలో రెండు సార్లు సీఎంగా వ్యవహరించారు. ఈయన ఒకసారి డిప్యూటీ సీఎంగా సైతం బాధ్యతలు నిర్వర్తించారు. డిసెంబరు 2న మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలంతా సమావేశమై పార్టీ శాసనసభా పక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని దక్కించుకునే వ్యక్తికే సీఎం అయ్యే ఛాన్స్ వరిస్తుంది.

# గవర్నర్‌తో భేటీ..
# అసలేం జరుగుతోంది?

2లో



- అక్కడే మాజీ రాష్ట్రపతి, ఎందుకు?
- ఐదు రాష్ట్రాలకు రూ2 వేల కోట్లా..
- అమెరికా చిన్నపాటిపై చర్చ
- అప్పటి అధికారులను రేపో మాపో విచారణ
- గవర్నర్‌తో చంద్రబాబు గంటపైగా భేటీ

సోలార్ విద్యుత్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి అధికారులను రేపో మాపో విచారించే అవకాశమున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. అధికారుల తర్వాత అప్పటి ప్రభుత్వ పెద్దను విచారించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.శుక్రవారం రాత్రి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు సమావేశం వెనుక కారణమేంటి? ఆ భేటీలో మాజీ రాష్ట్రపతి కూడా ఉన్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అసలేం జరుగుతోంది?

అమరావతి: ఏపీ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతోందా? అందుకు సంబంధించిన పనులు చకచకా జరుగుతున్నాయా? డీటేల్స్‌లోకి వెళ్తే..రాజకీయాలు ఎప్పుడు ఏ విధంగా మలుపు తిరుగుతాయో తెలీదు.

## అసలు రీజన్ అదేనా?
## ఏపీకి కంపెనీలు అందుకే రావడం లేదా?



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో అభివృద్ధి వేగంతో పరుగులు తీస్తుందంటారు. అలాగే పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుంది. అన్ని రకాలుగా రాయితీలు ఏపీలో నెలకొల్పితే లభిస్తాయి. చంద్రబాబు వల్ల రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్న నమ్మకం, విశ్వాసం ఇటు పారిశ్రామికవేత్తల్లోనూ, అటు ఇన్వెస్టర్లలోనూ ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్ నగరానికి అనేక సంస్థలను తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన తర్వాత మాత్రం అంతగా పారిశ్రామికంగా సాధించలేకపోతున్నారు. 2014లో చంద్రబాబు మొదటిసారి ఏపీలో అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అనేక పరిశ్రమలు వస్తాయని భావించారు. కియా పరిశ్రమను అయితే అనంతపురానికి తేగలిగారు. బెంగళూరుకు దగ్గరగా ఉన్నందున అనంతపురంలో కియా పరిశ్రమ క్లిక్ అయింది. కియా కార్లకు కూడా మంచి డిమాండ్ ఏర్పడింది.

## ఒంగోలు :స్పా సెంటర్‌లో క్రాస్ మసాజింగ్..




### పెద్దసంఖ్యలో కండోమ్స్, గంజాయి

ప్రకాశం బ్యూరో : అది పేరుకు మసాజ్ పార్లర్. కానీ అందులో మహిళలతో పురుషులకు మసాజ్ చేయిస్తూ నిర్వాహకులు అడ్డంగా దొరికిపోయారు. ఆ మసాజ్‌లో గంజాయి ప్యాకెట్లు, కండోమ్‌ల ప్యాకెట్లు కూడా పెద్దసంఖ్యలో దొరికాయి. ఒంగోలు నడిబొడ్డున బండ్లమిట్ట సెంటర్‌లోని పార్వతమ్మ గుడి వద్దనున్న వీ2 మసాజ్ పార్లర్‌లో జరుగుతున్న ఈ తతంగాన్ని పోలీసులు బయటపెట్టారు. ఈ స్పాలోని సీలింగ్ లైట్లు అమర్చే రంధ్రాలలో 10 గంజాయి ప్యాకెట్లు దొరికాయి. 25 కండోమ్ ప్యాకెట్లు, 10 కండోమ్ బాక్సులను గుర్తించారు. పోలీసులు వస్తున్నారన్న సమాచారం ముందస్తుగా అందడంతో అక్కడున్న

మిగతా..2లో



## వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా..
## కలిసిరాని నేతలు...

2లో

- సంక్రాంతి తర్వాత రెండు రోజుల పాటు జిల్లా పర్యటనలు
- జగన్ జనంలోకి వెళ్లేందుకు రెడీ

# "మీకోసం నా ఇల్లు, ఆఫీసు తెరిచే ఉంటాయి"..



### వయనాడ్ ప్రజలతో ప్రియాంకాగాంధీ

కేరళ(న్యూఢిల్లీ), : లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా ప్రియాంకాగాంధీ వయనాడ్‌లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం రోజు వయనాడ్‌లో నిర్వహించిన ర్యాలీలో ఆమె మాట్లాడుతూ.. తనను ఎంపీగా ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజల కోసం తన ఇల్లు, ఆఫీసు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని ప్రియాంక వెల్లడించారు.



## ఆ..రూల్ అమలు తిరుమలలో ఇక పప్పులు ఉడకవ్..

తిరుమల :శనివారం నుంచి తిరుమలలో రాజకీయ ప్రసంగాలపై నిషేధం మొదలైంది. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది.ఇటీవల టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శనివారం నుంచి అమలు చేస్తోంది. తిరుమలలో అడుగుపెట్టామంటే చాలు.. అడుగడుగునా గోవిందా..గోవిందా అనే నామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతాయి.అలాంటి తిరుమలపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది బోర్డు. గతానికి భిన్నంగా ఈసారి వ్యవహరించనుంది.అందుకు సంబంధించి నిర్ణ యాలు తీసుకోవడం, బోర్డు ఆమోదించడం చకచకా జరిగి పోయింది.దేవుడి పేరు చెప్పి

మిగతా..2లో

# 10 ఏళ్లలో లక్షల కోట్లు అప్పులు

- కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేశారు
- తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్లు వడ్డీ కడుతుందిత
- రాష్ట్రంలోని రైతులకు శుభవార్త.. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన సర్కార్.. సీఎం కీలక ప్రకటన!
- రైతులకు భారీ శుభవార్త చెప్పిన సీఎం.. రైతు భరోసాపై క్లారిటీ!



హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెల రూ.6500 కోట్లు వడ్డీ కడుతుందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న 10 ఏళ్లలో లక్షల కోట్లు అప్పులు చేసిందని సీఎం తెలిపారు. కేసీఆర్ పదేళ్లలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేశారన్నారు. తమ ఏడాది పాలనపై సంతృప్తిగా ఉన్నామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే శ్వేతపత్రం విడుదల చేశాం. అప్పులతో కేసీఆర్ రాష్ట్రాన్ని మాకు అప్పగించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ రైతులకు అన్ని విధాలా ఆదుకున్నాం అని అన్నారు. కేసీఆర్ పెండింగ్ పెట్టిన రూ.7,625 కోట్ల రైతు బంధు మేం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించామన్నారు. ఇప్పటి వరకు 25.35 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్ల రుణాలు మాఫీ చేసినట్లు గుర్తు చేశారు. మిగతా 9 ఏళ్లు కూడా అన్ని కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తామనే నమ్మకం తమకు ఉందన్నారు. నెహ్రూ నుంచి నేటి వరకు రైతులకు తొలిప్రాధాన్యం ఇస్తున్నది కాంగ్రెస్‌పార్టీయేనన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పదేళ్లపాటు మోసం చేసిందన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. సంక్రాతి తర్వాత రైతుల అకౌంట్లో జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. త్వరలోనే క్యాబినెట్‌లో చర్చించి..




## 6 అబద్ధాలు 66 మోసాలు....

- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలపై బీజేపీ చార్జిషీట్ విడుదల
- ఎన్నికల వేళ ఆరు గ్యారెంటీలు ప్రచారం చేసిన కాంగ్రెస్
- ఈ ఏడాదిలో ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ సంబరాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వెల్లడి

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
సోమవారం - 02 - డిసెంబర్ - 2024

# ఆ..రూల్ అమలు
# : తిరుమలలో ఇక పప్పులు ఉడకవ్..

మొదటి పేజి తరువాయి

తిరుమలలో రాజకీయాలు మాట్లాడడం ఇటీవల కాలంలో ఎక్కువైంది. అక్కడ రాజకీయాల గురించి మాట్లాడితే.. మేసెజ్ ప్రజల్లోకి వెళ్తుందనేది నేతల ఆలోచన. గడిచిన ఐదేళ్లు అక్కడి నుంచి రాజకీయ ప్రసంగాలు, విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. సింపుల్‌గా చెప్పాలంటే తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణానికి ఆటంకం కలిగింది.పరిస్థితి గమనించిన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పాత పద్దతికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. రాజకీయ విమర్శలు చేసే వ్యక్తులు ఈ విషయాన్ని దృష్టి పెట్టుకోవాలని విజ్ఞప్తి చేసింది బోర్డు. నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.బోర్డులో నిర్ణయం తీసుకోగానే నేతలు పెద్దగా మాట్లాడిన సందర్భాలు లేవు. చాలామంది నేతలు తిరుమల వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మాట్లాడాలని కొంతమంది ఒత్తిడి చేసినా, తప్పించుకునే ప్రయత్నం చేశారు కొందరు.అలాగే స్థానికులకు డిసెంబర్ 3న శ్రీవారి దర్శనం కల్పించనుంది టీటీడీ. ప్రతినెలా మొదటి మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ఉదయం ఐదుగంటలకు టోకెన్లు జారీ చేయనుంది. తిరుపతి అర్బన్, తిరుపతి రూరల్, చంద్రగిరి, రేణిగుంట మండలాలతో పాటు తిరుమలకు చెందిన స్థానికులు ఆధార్ ఒరిజినల్ కార్డును చూపించి టోకెన్లు పొందవచ్చు.రీసెంట్‌గా తిరుమల కొండపై ఆలయం ముందు ఓ నాయకుడికి చెందిన బంధువులు ఫొటో షూట్ చేశారు. నలుగురు ఫొటోగ్రాఫర్లతో వీడియోలు, ఫొటోలు తీయించు కుంటూ హడావుడి చేశారు. ఇంత జరుగుతున్నా విజిలెన్స్ అధికారులు ఏమీ తెలియనట్టు వ్యవహరించడం గమనార్హం.నెల రోజుల కిందటికి వెళ్తే.. వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ దంపతులు ఆలయం సమీపంలో రీల్స్ చేశారు. దీనిపై టీటీడీ విభాగం ఫిర్యాదు చేయడం, కేసు నమోదు కావడం జరిగిపోయింది. ఇదేకాకుండా నిత్య అన్నదానం మెనూలో మార్పులు చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఒకొక్కటిగా తిరుమలలో మార్పులు చేసుకుంటూ వస్తోంది టీటీడీ.

## పెంగల్ ఎఫెక్ట్ :
## ఏపీలో అతి భారీ వర్షాలు-ఆందోళనలో రైతన్నలు

మొదటి పేజి తరువాయి

ఈ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించిన అధికారులు.. రాష్ట్రంలోని రెండు పోర్టుల్లో ప్రమాద హెచ్చరికల్ని జారీ చేశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం క్రమంగా బలపడి తుపానుగా మారుతుందని వెల్లడించిన వాతావరణ శాఖ అధికారులు.. ఈ తుపానుకు పెంగల్ గా నామకరణం చేశారు. ఈ వాయుగుండం గడిచిన 6 గంటల నుంచి గంటకు 8 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతోందని వాతావరణశాఖ అధికారి వెల్లడించారు. ఇది శ్రీలంకలోని ట్రింకోమలీకి ఉత్తర ఈశాన్య దిశగా 270, నాగపట్టణానికి తూర్పుగా 300 కేంద్రీకృతమైందని వెల్లడించారు.ఈ వాయుగుండం వాయువ్య దిశగా కదిలి.. రానున్న 6 గంటల్లో తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఇది నవంబర్ 30న ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి దగ్గర, కారైకాల్ - మహాబలిపురం తీరాల మధ్య.. తీరం దాటే అవకాశముందని వెల్లడించారు. తీరం దాటే సమయంలో గంటకు 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని తెలిపారు.తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. ఇక పోర్టుల్లోను తుఫాను ప్రభావంతో అలల ఉద్ధృతి తీవ్రంగా ఉంటుందన్న వాతావరణ శాఖ అధికారులు.. కృష్ణపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సుదీర్ఘ సముద్ర తీరం ఉన్న రాష్ట్రంలోని మిగిలిన పోర్టుల్లో ఒకటో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. తుపాను సమయంలో అలల తాకిడి ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెటళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచనలు చేశారు.బంగాళాఖాతంలో పెను తుపాను తీవ్రరూపం దాల్చడంతో పుదుచ్చేరి, కారైకల్‌లోని పాఠశాలలు, కళాశాలలకు స్థానిక యంత్రాంగం శుక్ర, శనివారాలు సెలవులు ప్రకటించారు. తుపాను కారణంగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు, బలమైన గాలులు, వరదలు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాలు, తీర ప్రాంతాల్లోని నివాసితులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు, ఈ వారం చివరిలో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉందని.. కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.పెంగల్ తుఫాను కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తమిళనాడులోని చాలా ప్రాంతాల్లో విస్తృతంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అధికారులు.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.అలాగే.. ఆంధ్రప్రదేశ్ లోని దక్షిణ జిల్లాలలో పాటు యానాం, రాయలసీమలలో భారీవర్షాలు కురుస్తాయని, లోతట్టు ప్రాంతాలలో స్థానికంగా వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు.

## సింగపూర్ లో భార్య మాట
## భారతీయుడికి జాక్ పాట్ : మిలియనీర్ అయ్యాడు...

మొదటి పేజి తరువాయి

కొనుగోలు చేసిన సందర్భంగా ఈ లక్కీ డ్రాలో భాగస్వామ్యం పొందాడు. దాంతో, అతని ఈ విజయం అతని భార్యను మరింత థ్రిల్ కు గురి చేసింది.లక్కీ డ్రాలో తనకు మిలియన్ డాలర్ల జాక్ పాట్ లభించడంపై ఆ వ్యక్తి ఆనందోత్సాహాలతో ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ముఖ్యంగా, ఈ వార్త తనకు తన తండ్రి వర్ధంతి రోజు తెలిసిందని, ఇది తనకు తన తండ్రి ఇచ్చిన బహుమతిగా భావిస్తానని ఆ వ్యక్తి ఆనందభాష్పాలతో చెప్పాడు. గత ఆదివారం (నవంబర్ 24) సింగపూర్ లో ముస్తఫా జ్యువెలరీ నిర్వహించిన లక్కీ డ్రాలో బాలసుబ్రమణియన్ చిత్తంబరం టాప్ ప్రైజ్ గెలుచుకున్నాడు. అతడు సింగపూర్ లోని ఒక ప్రైవేటు సంస్థలో గత 21 ఏళ్లుగా ప్రాజెక్ట్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు.ముస్తఫా జ్యువెలరీ వార్షిక కార్యక్రమంలో భాగంగా, సివిల్ సర్వీస్ క్లబ్ ఏ టెస్సెన్సోన్ లో ఈ డ్రా ను నిర్వహించారు. నగల దుకాణంలో కనీసం 250 అమెరికన్ డాలర్లు ఖర్చు చేసిన కస్టమర్లు డ్రాకు అర్హులు. లిటిల్ ఇండియాలోని ఈ దుకాణాన్ని సందర్శించిన సమయంలో చితంబరం తన భార్యకు 6,000 అమెరికన్ డాలర్లు ఖర్చు చేసి బంగారు ఆభరణాలు కొనుగోలు చేశాడు.ఈ వార్త విన్న అనంతరం వీడియో కాల్ ద్వారా కన్నీటి పర్యంతమైన చిత్తంబరం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 'ఈ రోజు మా నాన్న నాలుగో వర్ధంతి' అని గుర్తు చేసుకున్నారు. ఈ శుభవార్తను తన తల్లితో పంచుకున్నానని, సింగపూర్ లో పనిచేసిన సంవత్సరాలకు కృతజ్ఞతగా తన విజయాల్లో కొంత భాగాన్ని సమాజానికి విరాళంగా ఇవ్వాలని యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ విషయం తెలిసిన వారు భార్య మాట వింటే ఇలా అదృష్టం కలిసి వస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. చిత్తంబరం ఒక్కడే కాదు.. గతంలో చాలామంది తమ జీవిత భాగస్వామి సలహాను పాటించి, అదృష్టవంతులు అయ్యారు. ఏప్రిల్ 2023 లో, మలేషియాలోని క్లాంగ్ కు చెందిన ఒక వ్యక్తి తన భార్య మాటలు విన్న తరువాత 3 మిలియన్ డాలర్లు (900,000 అమెరికన్ డాలర్లు) గెలుచుకున్నాడు. చెంగ్ అనే వ్యక్తి సాధారణ లాటరీ ప్లేయర్, కానీ అతని సాధారణ నంబర్లు జనవరిలో అమ్ముడుపోయాయి. భార్య సూచన మేరకు బిగ్ స్వీప్ టికెట్ కొనుక్కున్నాడు. ఆ టికెట్ కు 3 మిలియన్ డాలర్ల జాక్ పాట్ తగిలింది.

## రిలీజ్ కోసమా..?
## నారా లోకేష్ తో హీరో మంచు విష్ణు భేటి..

మొదటి పేజి తరువాయి



తన ట్విట్టర్ ఖాతాలో వెల్లడించారు. "సోదరుడు, డైనమిక్ మినిస్టర్ నారా లోకేశ్‌తో పలు అంశాలపై చర్చలు ఫలవంతంగా జరిగాయని" ఆయన పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ సానుకూల ధృక్పదం కలిగిన వ్యక్తిగా ప్రశంసిస్తూ, భగవంతుడు ఆయనకు మరింత శక్తిని ప్రసాదించాలని ట్వీట్‌లో పేర్కొన్న విష్ణు, "హర హర మహాదేవ" అంటూ ట్వీట్ ముగించారు.విష్ణు, లోకేశ్‌తో అనేక అంశాలపై చర్చించారని చెప్పినప్పటికీ, వాటి గురించి వివరణ తెలియలేదు. మంచు విష్ణు, సినిమా ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నందున, వారి చర్చల ప్రధాన విషయాలు సినిమా పరిశ్రమ విస్తరణపై ఉండవచ్చని భావించబడుతోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇప్పటికే సినీ పరిశ్రమను ప్రోత్సహించడానికి కీలక నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, మంచు విష్ణు మంత్రి లోకేశ్‌తో సమావేశం కావడం ఆసక్తి కలిగించింది. కేవలం సినిమా పరిశ్రమ అంశాలపైనా? లేక రాజకీయ అంశాలపైనా చర్చలు జరిగాయా అన్నది తెలియాల్సి ఉంది.మంచు కుటుంబం గతంలో వైసీపీకి దగ్గరగా ఉండింది. మోహన్‌బాబు పార్టీలో చేరకపోయినా, వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు మద్దతు తెలపడం, ముఖ్యంగా జగన్‌కు సానుకూలంగా స్పందించడం తెలిసిందే. మోహన్‌బాబు, మంచు విష్ణు జగన్‌తో స్నేహ సంబంధాలు కొనసాగించారని కూడా వార్తలు వచ్చాయి. అయితే, ప్రభుత్వం మారిన తరువాత మంచు ఫ్యామిలీ స్వరం మారింది.ఇందులో భాగంగా, ప్రస్తుతం మంత్రి నారా లోకేశ్‌ను మంచు విష్ణు కలవడం చర్చనీయాంశంగా మారింది. 2022లో మంచు విష్ణు అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితో సమావేశమై, సినిమా టికెట్ల ధరపై నెలకొన్న గందరగోళం గురించి చర్చించారు. ఆ సమయంలో, జగన్ ప్రభుత్వం సినీ పరిశ్రమ పట్ల సానుకూలంగా వ్యవహరించలేదనే విమర్శలు కూడా వచ్చాయి. అయినప్పటికీ, మంచు ఫ్యామిలీతో పాటు సినీ పరిశ్రమకు చెందిన కొందరు ప్రముఖులు అప్పటి అధికార పార్టీకి మద్దతు ప్రకటించారు.ప్రస్తుతం, మంత్రి లోకేశ్‌తో మంచు విష్ణు సమావేశం అయ్యినప్పుడు, వారి మధ్య సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి చర్చలు జరిగాయా లేదా మరే ఇతర అంశాలను వారు ప్రస్తావించారా అన్నది స్పష్టంగా తెలియాల్సి ఉంది. సర్వసాధారణంగా, సినిమా రంగానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలంటే, సంబంధిత రంగానికి చెందిన పలువురు ప్రముఖులతో సమావేశాలు నిర్వహించడం మౌలికంగా కనిపిస్తుంది. కానీ, కేవలం మంచు విష్ణు ఒక్కరే లోకేశ్‌ను కలవడం, ఈ సమావేశం ప్రత్యేకతను కలిగిస్తోంది. ఇది టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంచు విష్ణు, లోకేశ్‌తో సమావేశమయ్యిన తొలి సందర్భం కావడం కూడా ఆసక్తికరంగా మారింది.

# గవర్నర్‌తో భేటీ.. అసలేం జరుగుతోంది?

మొదటి పేజి తరువాయి



ఆంధ్రప్రదేశ్ రాజ కీయాలు విచిత్రంగా ఉంటాయి.శుక్రవారం రాత్రి గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సీఎం చంద్రబాబు దాదాపు దగంటపాటు సమావేశమయ్యారు. అక్కడే మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఉన్నారు. ఏపీ రాజకీయాల గురించి వారంతా చర్చించుకున్నారన్నది అసలు సారాంశం.టీడీపీ పార్టీ వర్గాల నుంచి అందుకున్న సమాచారం మేరకు.. అమెరికాలో అదానీ కేసు వ్యవహారంపై చిన్నపాటి చర్చ జరిగినట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో కీలక వ్యక్తులకు నిధులు ఇచ్చినట్టు మీడియా కథనాల నేపథ్యంలో చర్చించారట. దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఇచ్చారన్నది అమెరికా ప్రభుత్వ ఆరోపణ.ఈ వ్యవహారంలో అప్పటి ప్రభుత్వ పెద్దలను విచారిస్తే ఏమైనా సమస్యలు ఉంటాయా అనేదానిపై ముఖ్యమంత్రి ఆరా తీశారట. ఆరోపణలు వచ్చినప్పుడు విచారణ చేపడితే అనుమానాలు తొలగించినట్టు అవుతుందని, లేకుంటే నేతలంతా ఒక్కటేనన్న భావన ప్రజల్లోకి వెళ్తుందని అన్నారట.గత ప్రభుత్వంలో సోలార్ విద్యుత్ ఒప్పందాల కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ గ్రూప్ లంచాలు ఇవ్వజూపినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎంను విచారించాలంటే గవర్నర్ అనుమతి తప్పనిసరి. ఈ విషయంలో గవర్నర్, మాజీ రాష్ట్రపతి నుంచి ఎలాంటి సమాధానాలు వచ్చాయనేది సస్పెన్స్‌గా మారింది.సోలార్ విద్యుత్ వ్యవహారంలో కీలకంగా వ్యవహరించిన అప్పటి అధికారులను రేపో మాపో విచారించే అవకాశమున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో జోరుగా ప్రచారం సాగుతోంది. అధికారుల తర్వాత అప్పటి ప్రభుత్వ పెద్దను విచారించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే.

## అసలు రీజన్ అదేనా?
## ఏపీకి కంపెనీలు అందుకే రావడం లేదా?

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు కియా పరిశ్రమలో వేలాది మంది ఉపాధి పొందుతున్నారు. అయితే విశాఖలో ఆ తర్వాత పార్ట్ నర్ షిప్ సమ్మిట్ పెట్టారు. లక్షల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూలపై సంతకాలు జరిగాయి. అయితే పరిశ్రమలు మాత్రం గ్రౌండ్ కాలేదు. అనుకున్నంతగా పారిశ్రామికాభివృద్ధి జరగలేదు.సంక్షేమ పథకాలపై ఆయన ఫోకస్ పెట్టారు. జగన్ ప్రభుత్వం కూడా విశాఖలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ జరిగింది. అప్పుడూ అంతే. లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయంటూ ప్రకటనలు మాత్రం ఆర్భాటంగా చేశారు. 2019 నుంచి 2024 వరకూ పెద్దగా పరిశ్రమలు కూడా రాలేదు. విశాఖను రాజధానిని చేస్తామని ప్రకటించారు. అయినా సరే పరిశ్రమల స్థాపనలకు ఎవరూ ముందుకు రాలేదు. ఏపీలో విజయవాడ, విశాఖపట్నం మాత్రమే నగరాలుగా ఉన్నాయి. విజయవాడ వాతావరణ పరిస్థితులకు ఎవరూ ఉండలేని పరిస్థితి. ఎండ వేడమి ఎక్కువ. ఉద్యోగులు ఎక్కువగా విజయవాడ ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అందుకే అక్కడ నివాసం ఉండటానికి, ఉద్యోగం చేయడానికి ఇతర ప్రాంత వాసులు ఇష్టపడరు. బెజవాడను పెద్ద పల్లెటూరు అంటారు. పేరుకు నగరమే కాని, పల్లెటూరు వాతావరణం ఎక్కువగా ఉంటుంది.క విశాఖ నగరం వాతావరణం పరంగా బాగానే ఉంటుంది. కాస్మోపాలిటన్ నగరం. అయితే అక్కడ ఉక్కపోత వాతావరణానికి ఇమడలేక చాలా మంది ఇష్టపడరు. సముద్రానికి పక్కనే ఉండటంతో ఎప్పుడూ తుఫాన్లు, వర్షాలతో ఇబ్బంది పడాల్సి వస్తుంది. నాయకత్వాలు సమర్థవంతమైనా ప్రదేశాలు అనుకూలంగా లేకపోవడం వల్లనే పరిశ్రమలు ఎక్కువగా రాలేకపోతున్నాయని, నేతలు కూడా ఎంత ప్రయత్నించినా, ఎన్ని రాయితీలు ఇచ్చినా తీసుకురాలేకపోతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఎక్కువగా పూనే, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నగరాన్నే కోరుకుంటున్నారు తప్పించి విజయవాడ, విశాఖలకు రావడానికి అంగీకరించకపోవడం వల్లనే పరిశ్రమల స్థాపన వేగంగా జరగడం లేదన్న అభిప్రాయం మాత్రం బలంగా ఉంది. మారి రానున్నకాలంలో ఈ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశముందేమో చూడాలి.

## సీఎం ఎవరు : డిసెంబరు
## 5న కొలువుతీరనున్న 'మహాయుతి' సర్కారు..

మొదటి పేజి తరువాయి

ఇక డిసెంబరు 5న ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో సీఎం ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని బీజేపీ వర్గాలు తెలిపాయి. మహాయుతి కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ,శివసేనలకు మంత్రి పదవుల కేటాయింపుపైనా డిసెంబరు 2కల్లా క్లారిటీ వస్తుందని అంటున్నారు.మహారాష్ట్ర హోంశాఖ, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలను మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే ఆశిస్తున్నారు. అయితే హోం శాఖను తన వద్దే ఉంచుకుంటానని దేవేంద్ర ఫడ్నవిస్ వాదిస్తున్నారు. దీంతో అలకబూనిన షిండే తన సొంతూరికి వెళ్లిపోయారు. మహాయుతి కూటమిలోని ముఖ్య నేతల సమావేశానికి సైతం ఆయన గైర్హాజరయ్యారు. ఇంకొన్ని గంటల్లో మీడియా సమావేశం నిర్వహించి షిండే కీలక ప్రకటన చేస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి.మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 సీట్లు ఉన్నాయి. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 230 సీట్లను మహాయుతి కూటమి కైవసం చేసుకుంది. బీజేపీ 132 సీట్లను, శివసేన (షిండే) 57, ఎన్సీపీ (అజిత్) 41 సీట్లను సాధించాయి.

## వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా.. కలిసిరాని నేతలు...

గుంటూరు : వైసీపీకి కాలం కలిసి రాలేదా? ఏ అంశం ఎత్తుకున్నా బూమరాంగ్ అవుతోందా? పార్టీ నుంచి కీలక నేతలు గుడ్ బై చెప్పేయడంతో కేడర్ డీలా పడిందా? కార్యకర్తలను కాపాడుకునేందుకు కొత్త ప్లాన్ సిద్ధం చేశారా? అవుననే అంటున్నాయి పార్టీ వర్గాలు.అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ పరిస్థితి దారుణంగా తయారైంది. ఏరి కోరి నేతలకు పదవులు ఇచ్చారు జగన్. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నేతలు ముఖం చాటేస్తున్నారు. కొందరైతే పార్టీకి రాం రాం చెప్పేస్తున్నారు. దీంతో ఏం చెయ్యాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయింది కేడర్.కొద్దిమంది నేతలు కలిసిరావడం లేదు. పార్టీ పరిస్థితి గమనించిన జగన్, నేరుగా రంగంలోకి దిగుతున్నారు. జగన్ జనంలోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నారు. సంక్రాంతి తర్వాత వారంలో రెండు రోజుల పాటు జిల్లా పర్యటనలు చేయనున్నారు.పార్లమెంట్ యూనిట్‌గా ప్రతి బుధ, గురువారం జిల్లాల్లో ఉంటూ కార్యకర్తలతో మమేకం కానున్నారు అధినేత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు.. నష్టాలు ఉంటాయని, పోరాట పటిమతో ముందుకు సాగాలని కేడర్‌కు దిశానిర్దేశం చేయనున్నారు.'కార్యకర్తలతో జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు-నేను-దేవుడు అని పదే పదే సభల్లో చెప్పేవారు జగన్. కార్యకర్తలను పక్కనపెట్టేశారు. దీంతో కొందరు దిగువ స్థాయి నేతలు మండిపడిన సందర్భాలు లేకపోలేదు.చెదిరిపోయిన కేడర్‌ను మళ్లీ ఒక తాటిమీదకు తెచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కేడర్ మళ్లీ పాత గూటికి చేరుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. నేతలు కొంతమంది జనసేన వైపు, మరికొందరు టీడీపీ వెళ్లిపోయారు. వారితోపాటు కొంత కేడర్ వెళ్లిపోయింది. దీంతో వైసీపీ హార్డ్‌కోర్ కేడర్ డీలా పడిపోయింది.ఇంకోవైపు అటు అధికార టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలను కేడర్‌ను పెంచుకునే పనిలో పడ్డాయి. మెంబర్ షిప్‌కు కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. కార్యకర్తలకు ఇన్సూరెన్స్ స్కీమ్‌ని వర్తింప చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ కేడర్ నిలబడుతుందా? అధికార పార్టీకి ధీటుగా వైసీపీ కూడా కార్యకర్తలకు సదుపాయాలు కల్పిస్తుందా? లేదా అన్నది చూడాలి.

## ఒంగోలు :స్పా సెంటర్‌లో క్రాస్ మసాజింగ్..

మొదటి పేజి తరువాయి




యువతులు పరారయ్యారని స్థానికులు అంటున్నారు. దీంతో వీ2 స్పా సెంటర్ నిర్వాహకులపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ స్పా సెంటర్‌కుఎవరెవరు వెళ్లారు అనే వివరాలను సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

ఈగల్ రెడీ..

ఈగల్ అంటే "ఎలైట్ యాంటీ- నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్".ఇది ఏపీ పోలీస్ శాఖలో ఏర్పాటైన కొత్త వ్యవస్థ.లగంజాయి సాగు, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టడమే దీని పని.దీని ఏర్పాటుపై ఏపీ హోంశాఖ కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈగల్ టీమ్‌కు ఐజీ ఆకే రవికృష్ణ సారథ్యం వహిస్తారు. ఈయన గతంలో గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ఎస్పీగా, ఇంటెలిజెన్స్ బ్యూరోలో పనిచేశారు.ఈగల్ విభాగం కోసం అమరావతిలో రెండు స్టేషన్లు ఉన్నాయి.విశాఖపట్నం, పాడేరు కేంద్రాలుగా మరో రెండు రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు.మాదక ద్రవ్యాలపై ఫిర్యాదుల స్వీకరణ కోసం టోల్ ఫ్రీ నంబర్ 1972ను ఏర్పాటు చేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన ఈ కాల్ సెంటర్ 24 గంటలపాటు పనిచేస్తుంది.నార్కోటిక్స్ పోలీసు, నార్కోటిక్స్ కంట్రోల్ విభాగాల్లో మొత్తం 450 మంది సిబ్బంది పని చేస్తారు.ప్రధాన కార్యాలయంలో 200 మంది, జిల్లాల్లోని విభాగాల్లో 181 మంది పనిచేస్తారు.ఈ విభాగాల్లో పనిచేసేందుకు పోలీసు సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకుంటారు. వారికి ప్రత్యేక ట్రైనింగ్ ఇస్తారు.ఈగల్ విభాగంలో పనిచేసే పోలీసు సిబ్బందికి అదనపు ప్రోత్సాహకాలు లభిస్తాయి.

## "మీకోసం నా ఇల్లు, ఆఫీసు తెరిచే ఉంటాయి"..

మొదటి పేజి తరువాయి

ఏ సమస్య వచ్చినా తనను కలవాలని ప్రజలకు సూచించారు. "మీ నుంచి నేర్చుకోవడానికి, వినడానికి నేను రెడీగా ఉన్నాను. మీ సమస్యల గురించి లోతుగా అర్థం చేసుకోవడానికే నేను సిద్ధంగా ఉన్నాను" అని ఆమె తెలిపారు."రాత్రివేళల్లో వయనాడ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రజల రాకపోకలపై బ్యాన్ అమల్లో ఉంది. నియోజకవర్గంలోని పలు ఏజెన్సీ ఏరియాల్లో మనుషులపై జంతువుల దాడులు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. మెరుగైన వైద్య, విద్యా సేవలను ప్రజలు కోరుకుంటున్నారు. ఈ సమస్యలన్నీ నాకు తెలుసు. ఇంకా ఏమైనా సమస్యలున్నా చెప్పండి. వాటి పరిష్కారానికి నా వంతుగా పోరాడుతాను. అవసరమైతే మీ ఇళ్లకు వచ్చి సమస్యలు తెలుసుకుంటాను. నన్ను గెలిపించినందుకు.. మిమ్మల్ని నిరాశపర్చను" అని వయనాడ్ ప్రజలకు ప్రియాంక హామీ ఇచ్చారు. "2019 నుంచి 2024 జూన్ వరకు వయనాడ్‌కు ఎంపీగా నా సోదరుడు రాహుల్ గాంధీ సేవలు అందించారు. ఇప్పుడు ఆయనకు వయనాడ్ ప్రజలు దూరం అవుతున్నారు. నేను కూడా మీ కోసం శాయశక్తులా పనిచేస్తాను. మీకు బలమైన, మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి అందుబాటులో ఉన్న ప్రతీ వనరును వాడుకుందాం" అని ప్రియాంక తెలిపారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయ్‌బరేలీ స్థానాల నుంచి ఎంపీగా గెలిచారు. అయితే ఆయన రాయ్‌బరేలీ నుంచి ఎంపీగా కంటిన్యూ కావాలని డిసైడయ్యారు. దీంతో వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ ఇటీవలే ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ బైపోల్‌లో ప్రియాంకాగాంధీ దాదాపు నాలుగు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఆమెకు మొత్తం 6.22 లక్షల ఓట్లు పోల్ అయ్యాయి. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీ సాధించిన మెజారిటీ కంటే ఇది చాలా ఎక్కువ.

## ఆసిఫాబాద్ లో రైతుపై దాడి చేసిన పెద్దపులి

న్యూఢిల్లీ ::చేనులో పత్తి ఏరుతున్న యువతిపై దాడి చేసి మట్టుబెట్టిన మరుసటి రోజే పెద్దపులి ఎరోసారి దాడి చేసింది. ఈసారి ఓ రైతుపై తన పంజా విసిరింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ రైతు సురేశ్ ను గ్రామస్థులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సురేశ్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామాల ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. రైతులు పొలం పనులకు వెళ్లాలంటేనే జంకే పరిస్థితి నెలకొంది.సిర్పూర్ మండలం దుబ్బగూడకు చెందిన రైతు సురేశ్ పై శనివారం ఉదయం పులి దాడి చేసింది. చుట్టుపక్కల వారు కేకలు వేయడంతో పులి పారిపోయింది. ఈ దాడిలో సురేశ్ తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్థులు అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. కాగా, గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే యువతి శుక్రవారం నాడు పులి దాడిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.దీంతో గన్నారం సహా 15 గ్రామాల్లో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఈద్గాం, నజ్రాల్ నగర్, సీతానగర్, అనుకోడా, గన్నారం, కడంబా, ఆరెగూడ, బాబూనగర్ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు గుర్తించారు. పులిని బంధించేందుకు ఎక్కడికక్కడ బోనులు, పులి కదలికలను గుర్తించేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారు. అటవీ ప్రాంతానికి దగ్గర్లో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉదయం 7 గంటలకు ముందు, సాయంత్రం 5 గంటల తర్వాత ఇంట్లో నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. కొన్ని రోజుల పాటు పొలం పనులకు వెళ్లొద్దని సూచించారు.

## 10 ఏళ్లలో లక్షల కోట్లు అప్పులు

మొదటి పేజి తరువాయి

కార్యచరణ రూపొందిస్తామని సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం రైతు భరోసా కొనసాగిస్తుందన్నారు. ఎవ్వరికీ ఈ విషయంలో అనుమానాలు వద్దన్నారు. ఎవరెంత అడ్డుపడినా రైతు భరోసా విడుదల చేస్తామన్నారు. రైతు భరోసాపై మంత్రివర్గం ఉప సంఘం వేశామని గుర్తుచేశారు. రైతులకు సీఎం కీలక విజ్ఞప్తి చేశారు. నాణ్యమైన సన్నవడ్లు పండిస్తే.. రాష్ట్ర ప్రజలకే వాటిని అందిస్తామన్నారు. రైతాంగం సన్నాలు పండించాలని సీఎం సూచించారు. సన్నవడ్లను రాష్ట్రంలో స్కూళ్లకు, రేషన్ కార్డుదారులకు అందిస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలోని రైతులకు శుభవార్త.. రూ.2 లక్షల రుణమాఫీ చేసిన సర్కార్.. సీఎం కీలక ప్రకటన!

సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో కాంగ్రెస్ సర్కార్ రైతులకు భారీ శుభవార్త చెప్పింది. వివిధ కారణాలతో రుణమాఫీ కాని 3.14 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రూ.2,747 కోట్లు నిధులను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఆధార్, రేషన్ కార్డులు, బ్యాంకు ఖాతాల సమస్యలు పరిష్కరించి రుణమాఫీ పూర్తి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు. "గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.

## 6 అబద్ధాలు
## 66 మోసాలు....

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినా ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ విమర్శనాస్త్రాలు సంధిస్తోంది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ గ్యారెంటీలపై బీజేపీ తాజాగా చార్జిషీట్ విడుదల చేసింది. "కాంగ్రెస్ గ్యారెంటీల గారడీ: 6 అబద్ధాలు, 66 మోసాలు" పేరుతో ఈ చార్జిషీట్ రూపొందించారు. దీనిపై తెలంగాణ బీజేపీ చీఫ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 100 రోజుల్లో గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పారని కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని ఈ ఏడాది కాలంలో నెరవేర్చలేదని అన్నారు. కాంగ్రెస్ పాలనపై ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఏమీ చేయకుండానే, కాంగ్రెస్ జరుపుకుంటున్న విజయోత్సవాలు చూసి ప్రజలు ఆశ్చర్యపోతున్నారని వ్యాఖ్యానించారు. విజయోత్సవాల కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడమేంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## తుఫాన్ కారణంగా రైతులందరూ అప్రమత్తంగా ఉండాలి... ఏవో. సుమలత



టీ నర్సాపురం **/డిసెంబర్ 01(జనం రిపోర్టర్):** ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల ఏవో సుమలత ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో రైతులు తాము పండించిన ధాన్యాన్ని కోయరాదు,మరియు రైతులు ఒక వేళ కోసిన ధాన్యం వుంటే ధాన్యం కొనుగోలు కేంద్రానికి అమ్ముకోవాలి.తేమ శాతం 24% వరకు ఈ రెండు రోజులు ధాన్యం కొనుగోలుకు గరిష్ఠ0 గా 5 కేజీల వరకు మిల్లర్లు కట్టింగ్ చేస్తారు.పనలో వున్న ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తపడాలి అనీ ఆమె అన్నారు. ప్రభుత్వం అన్ని విధాల రైతులకు సహాయ సహకారాలు అందిస్తుందని ఆమె తెలియజేశారు.

## నేడే గుడిబండలో "ప్రజా దర్బార్" కు హాజరుకానున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



గుడిబండ డిసెంబర్ 02 జనంరిపోర్టర్: గుడిబండ మండల పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం గుడిబండ తహసీల్దారు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆద్వర్యంలో "ప్రజా దర్బార్"ను ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు.కావున గుడిబండ మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో వ్రాసుకుని అందులో అర్జీదారుని ఆధార్ నెంబరు,ఫోన్ నెంబర్లను,కచ్చితంగా వ్రాసుకుని వచ్చి తమ వినతిపత్రం ఇవ్వాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మాజీ,జెడ్పిటిసి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి తెలిపారు.

## పెద్దపల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలి



చొప్పదండి, జనం రిపోర్టర్, డిసెంబర్ 01: ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజవంతం చేసేందుకు చొప్పదండి మండలం నుండి జనసమీకరణ చేయుటకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన కుమారస్వామి కి ఘన సన్మానం



హసన్ పర్తి మండలం డిసెంబర్ 1 జనం రిపోర్టర్: హసన్ పర్తి 66వ డివిజన్ కు చెందిన కుమారస్వామి ఆర్ అండ్ బి లో 37 సంవత్సరాలుగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగి అందరి మన్ననలను పొందారు. చిత్త శుద్ధితో పనిచేసిన కుమారస్వామి అందరి ఆదరాభిమానాలతో పదవి విరమణ పొందడం అభినందనీయమని ఆర్ అండ్ బి ఇఇ సురేష్ బాబు అన్నారు. ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని అధికారులు, తోటి సిబ్బంది బంధువులు,మిత్రులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. కుమారస్వామి ఆర్ అండ్ బి లో పదవి విరమణ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో మైళ్ళు రాళ్ళలో ఒకటని అన్నారు. అత్యంత నిజాయితీ,మంచి మనస్సు తో పనిచేసిన వారు పదవి విరమణ అనంతరం సుఖసంతోషాలతో గడుపుతారని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో పదవీ విరమణ పొందడం కీలక ఘట్టమని అన్నారు.డిఇ రాజా పాండ్యా మాట్లాడుతూ ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పదవి విరమణ పొందిన కుమారస్వామి ఆశయాలను,ఆదర్శాలను,సేవలను ఆకళింపు చేసుకోవాలని పేర్కొన్నారు.కుమార స్వామి తన సర్వీసు కాలంలో అనేక అవార్డులు పొందడం,ఆయన చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు.అనంతరం పదవి విరమణ పొందిన కుమారస్వామి మాట్లాడుతూ తన సర్వీస్ కాలంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఆర్ అండ్ బి ఏఇ జయశ్రీ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు పోలీస్ క్రిష్ణయ్యకు నివాళులర్పించిన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



హసన్ పర్తి మండలం డిసెంబర్1 జనం రిపోర్టర్: తెలంగాణ మలిదశ ఉద్యమ అమర వీరుడు స్వర్గీయ పోలీస్ క్రిష్ణయ్య కు మాజీ చీఫ్ విప్ , బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ నివాళులు అర్పించారు. హనుమకొండ అదాలత్ అమరవీరుల స్తూపం వద్ద పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అమరవీరుల కుటుంబాలకు తెలంగాణ సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుందని అన్నారు. కృష్ణయ్య కుటుంబానికి బిఆర్ ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజనీకాంత్,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు కనకరాజ్, కోటేశ్వర్ రావు, నాయకులు శ్రీధర్,మల్లేశం కిట్టు, తదితరులు పాల్గొన్నారు

## దహన సంస్కారాల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సహాయం




ఎటపాక డిసెంబర్ ఒకటిజనం రిపోర్టర్: ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ లింగాలపల్లి గ్రామంలో బుల్లెద్దు బాబు అనారోగ్య కారణాల మరణించారు వారిది చాలా నిరుపేద కుటుంబమని ఈ విషయాన్ని గ్రామ పెద్దలు కొట్టే వెంకయ్య జమాల్ ఖాన్ కి తెలియజేశారు విషయాన్ని తెలుసుకున్న జమాల్ ఖాన్. మానవతా దృక్పథంతో మరణించిన కుటుంబ సభ్యులకు .5000 రూపాయలు మృతుని కుటుంబానికి జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొట్టే వెంకయ్య కణితి మధు వుండేటి వెంకన్న. బొప్పని బాబు టి. వెంకన్న. నరేష్ .పేరుమలపల్లి సురేందర్.జె ఎస్ పి. మొల శతీస్ తలారి కిరణ్ .జమాల్ కాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మృత దేహం

### పెనుమూఢి వ్యవసాయ కేంద్రం వద్ద గుర్తు తెలియని మృత దేహం

రేపల్లె డిసెంబర్ 1 జనం రిపోర్టర్: రేపల్లె మండలము లోని పెనుమూడి గ్రామ వ్యవసాయ తనికి కేంద్రము వద్ద షుమారు 35 నుండి 40సంవత్సరములు వయస్సు ఉన్న ఒక మగ వ్యక్తిఆదివారం చనిపోయి ఉన్నాడు అని తెలియజేశారు. ఈ విషయమై పోలీస్ తెలిపిన వివరాలు ప్రకారం అతని శవమును ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి కీ తరలించడం జరిగింది అన్నారు. అతనికి సంబంధించి న వారు ఎవరైనా ఉంటే రేపల్లె పోలీసు స్టేషన్ కు రావలసిందిగా సీఐ మల్లిఖార్జునరావు తెలియ చేసారు.రేపల్లె ప్రభుత్వ వైద్య శాల లోని మార్చురీ లో ఉందని తెలియజేశారు

## కాశీ విశ్వేశ్వర శివాలయంలో అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్.....





రామగుండం **/డిసెంబర్ 01(జనం రిపోర్టర్):** కార్తీక మాసం ముగిసే సమయంలో శివాలయంలో అన్న పూజ నిర్వహించిన ఆలయ అర్చకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఆ పరమ శివుడికి అన్న పూజ నిర్వహించే కార్యక్రమంలో మమ్మల్ని పిలవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అలాగే ఇంత గొప్పగా పూజ నిర్వహించిన ఆలయ నిర్వాహకులకు అర్చకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హసన్ పర్తి మండలం డిసెంబర్ 1 జనం రిపోర్టర్: హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు/ఆత్మకూరు మార్కెట్ మాజీ చైర్మన్ పింగిలి. వెంకట్ రామ్ నరసింహారెడ్డి, తల్లి అకాల మరణం చెందిన విషయం తెలుసుకొని వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారితోపాటు పీసీసీ మెంబర్ లింగాల.జగదీష్ రెడ్డి హసన్పర్తి మండలం సొసైటీ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి.గన్ పూర్ మండల అధ్యక్షులు శిరీష రెడ్డి మాజీ ఎంపిటిసి రాజశేఖర్ రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు మదన్ గౌడ్.మాజీ సర్పంచులు జోరుక.పూల. భగత్. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ. మండల మహిళా ఉపాధ్యక్షురాలు స్వాతి. గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్. బైరంపల్లి మాజీ ఉప సర్పంచ్ సురేందర్. తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ధరించడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించిన ట్రాఫిక్ సిఐ సతీష్..



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ **/డిసెంబర్ 01(జనం రిపోర్టర్):** ఎన్టీఆర్ జిల్లా సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడిసిపి ప్రసన్నకుమార్, ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిఐ సతీష్ ట్రాఫిక్, హెల్మెట్ ధరించటం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించినారు. నందిగామ పట్టణంలో చందాపురం రోడ్డులో ట్రాఫిక్ సిఐ సతీష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం ఏదైనా ప్రమాదం జరిగిన ప్రాణా హాని ఉండదని తీవ్ర గాయాల నుండి తప్పించుకోవచ్చుని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం వల్ల మన ప్రాణాలను కాపాడుకోవచ్చు అని ట్రాఫిక్ సీఐ సతీష్ అన్నారు. ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ పై పలు సూచనలు చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని లైసెన్స్ కలిగి ఉండాలని అదేవిధంగా ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ ఉండాలని పరిమితికి మించి అధికంగా ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకోకూడదని తెలిపారు, పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల గౌరవంగా ఉండాలని ట్రాఫిక్ సిఐ సతీష్ తెలిపారు. తల్లిదండ్రులు కూడా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అరూరి



హసన్ పర్తి మండలం డిసెంబర్1 జనం రిపోర్టర్: వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన అంచురి విజయ్ అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పిఏసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,మల్లారెడ్డిపల్లి పిఏ సిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ మధు నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో గౌడ సంఘం సభ్యుల నూతన కమిటీని సన్మానించిన రఘువీర్ సింగ్

### పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్



జూలపల్లి, డిసెంబర్ 01, జనం రిపోర్టర్: పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ జూలపల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీని గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా వారి ఆహ్వానం మేరకు రఘువీర్ సింగ్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి కమిటీని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ గౌడ సంఘం సభ్యులకు ఎలాంటి సమస్యలున్న పరిష్కరించడానికి సిద్దంగా ఉంటానని, వారికి ఎలాంటి ఆపద వచ్చిన వారి కుటుంబంలో ఒక సభ్యుడిగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నూతన అధ్యక్షుడు అమరగాని పరశు రామ్ గౌడ్, ఉపాధ్యక్షులు బొంగాని రమేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు భూసారపు మహేందర్ గౌడ్, అమరగాని కొంరయ్య గౌడ్, అమరగాని పరుశురాముల గౌడ్, అమరగాని మల్లేశం గౌడ్, అమరగాని చంద్రయ్య గౌడ్, మడక పర్శరాములు గౌడ్, అమరగాని మల్లేశం గౌడ్, అమరగాని పురుషోత్తం గౌడ్ మరియు కుల సంఘ సభ్యులతోపాటు నాయకులు పొలగాని సతీష్, మేర శ్రీనివాస్, ఎండి అంకూస్, బండి రాజన్న, వంగపల్లి వెంకటరమణ, మల్లెత్తుల కనకయ్య, ఎండి తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమరాజు కోవెలలో దద్దాల వనభోజనాలకు 50 వేలు ఆర్థికసహాయం



(కనిగిరి డిసెంబర్ 1 జనంరిపోర్టర్ ): కనిగిరి మండలం గొల్లపల్లిలో కాటమరాజు గుడి దగ్గర కార్తీకమాస వన భోజనాల కార్యక్రమం తోపాటు యాదవుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. తధనంతరం కాటంరాజు, గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.వన భోజనాలకు 50 వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెన్నా వెంకటేశ్వర్లు,మద్దెబోయిన ఉమా మహేశ్వరి, చింతం శ్రీనివాసులు, గాలిబోయిన ధనుంజయ్, గొబ్బిళ్ల శ్రీను, తెల్లగడ్డం వెంకట్ రావు, దాసరి మాల్యాద్రి, దద్దాల రాములు, వేల్పుల వెంకటసుబ్బయ్య, పల్లపాటి బ్రదర్స్,యాదవ సంగ నాయకులు పాల్గొన్నారు

## చిన్నారిని అశ్వర్వ దించిన మాజీమంత్రి మోపిదేవి వెంకటరమణ రావు

### నూతనవస్త్ర కార్యక్రమంలో చిన్నారి ఆశీర్వదించిన మోపిదేవి



రేపల్లె డిసంబర్ 1 జనం రిపోర్టర్: రేపల్లె రూరల్ మైనేని వారి పాలెం గ్రామంలో నాయకుడు ఏకాంబరం మనవడు చి: హసిత్ నూతన వస్త్ర బహుకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు మాజీ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అనంతరం ఆయన మాట్లాడుతూ చిరంజీ వి హసిత్ జీవితంలో ఎన్నో ఉన్నత స్థానాన్ని ఆక్రమించింది కుటుంబ సభ్యులకు పేరు తేవాలన్నారు ఈకార్యక్రమంలో తలసీల శ్రీనివాసరావు .గదే వెంకయ్యబాబు తదితరులు పాల్గొని చిన్నారిని అశ్వర్వాధించినారు.

## ఎక్కడ ఏనుకౌంటర్ జరిగిన స్పందించే మంత్రి చలపాక ఏనుకౌంటర్ పై ఎందుకు స్పందించడం లేదు



**/డిసెంబర్ 01(జనం రిపోర్టర్):** ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ ఏ ప్రాంతం లో ఏనుకౌంటర్ జరిగినే స్పందించే నాటి ములుగు ఎమ్మెల్యే నేటి షోషల్ మీడియా అడ్వాటెజింగ్ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ నీటి పారుదల శాఖ మంత్రి ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం చలపాక లో జరిగిన ఏనుకౌంటర్ గురించి ఎందుకు స్పందించడం లేదో తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన వర్గాలప్రజలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేసిన నాయకురాలు ప్రతిపక్షం లో ఉండగా బుటకపు ఏనుకౌంటర్ అని మాట్లాడే మాట్లాడిన మంత్రి చలపాక లో జరిగిన ఏనుకౌంటర్ ను ఏమంటారో మంత్రి చెప్పాలని అన్నారు తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వస్తే ఏనుకౌంటర్లు ఉండవు అరెస్ట్ లు ఉండవు అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన పేరుతో పల్లెలో ఏనుకౌంటర్లు చేపిస్తు రక్తపు టెర్లు పరిస్తున్నారని అన్నారు ఇప్పటికైనా తెలంగాణ మేధావులు ప్రజలను రైతు లను వృద్ధులనువితంతువులను ఉద్యోగ నిరుద్యోగులను లాస్ట్ కు ఏనుకౌంటర్లు ఉండవు అని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చలపాక లో అరెస్ట్ చెయ్యడానికి అవకాశం ఉన్నప్పటికీ ఏనుకౌంటర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేసిందో నాటి ములుగు ఎమ్మెల్యే నేటి షోషల్ మీడియా అడ్వాటిజింగ్ పంచాయతీ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ నీటి పారుదల శాఖమంత్రి చెప్పాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు.

## ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు అలెర్ట్



**/డిసెంబర్ 01(జనం రిపోర్టర్):** ఏపీలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల హాజరులో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది.నేటి నుంచి వారి అటెండెన్స్ మొబైల్ యాప్లో సచివాలయానికి వచ్చిన సమయం, వెళ్లిన సమయం రెండూ నమోదు చేయాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.ఒకసారే ఎంటర్ చేస్తే ఆ రోజు ఉద్యోగి సెలవుగా పరిగణిస్తామంటూ అందరికీ %హామీ%లు పంపారు.గతంలో ఉద్యోగులు సచివాలయానికి వచ్చినప్పుడు లేదా వెళ్లే సమయంలో ఒకసారి హాజరువేసుకున్నా సరిపోయేది.

# కీబోర్డు ప్లే చేస్తున్న అమూల్య రేపల్లె చిన్నారి గిన్నిస్ వరల్డ్ రికార్డు



రేపల్లె డిసెంబర్ 1 జనం రిపోర్టర్: గిన్నిస్ వరల్డ్ రికార్డు వారి ఆధ్వర్యంలో హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ నిర్వహించిన కార్యక్రమంలో రేపల్లె 5వ వార్డు కు చెందిన ఆలా మోషే లావణ్య వారి ద్వితీయ పుత్రిక చిన్నారి అలా అమూల్య, వయస్సు 11 సంవత్సరములు, నేతాజీ మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎలక్ట్రానిక్ కీబోర్డ్ మ్యూజిక్ లో ప్రతిభ కనబరిచింది. పద్దె నిమిది దేశాల నుండి ఒకే సామాజిక మాధ్యమం వేదికగా వెయ్యి మంది ఎలక్ట్రానిక్ మ్యూజికల్ కీబోర్డ్ వాయిద్య కారులు పాల్గొని రికార్డును సృష్టించారు. ఈ రికార్డు సృష్టించడానికి రేపల్లె పట్టణ చిన్నారి అలా అమూల్య ఎన్నికై ఈ కార్యక్రమంలో పాల్గొని రికార్డ్ సొంతం చేసుకున్నారు. ఇప్పటికే చిన్నారి చెంత ఇంజీనియర్ రికార్డ్ సొంతమయింది. భవిష్యత్తులో మరిన్ని రికార్డుల సృష్టించాలని పట్టణ ప్రముఖులు పలువురు ఆకాంక్షించి ఆశీర్వదించారు. హెలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు దండింగి ఆగస్టీన్ ఆధ్వర్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు వారి రికార్డు పత్రము అలా అమూల్య కు త్వరలో బహుకరిస్తామని, విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు కళలలో కూడా ప్రతిభ కనబరిచాలని, భవిష్యత్తులో మరిన్ని ప్రశంసా పత్రాలు అందుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు...

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15 వ వర్ధంతి కార్యక్రమం




కుత్బుల్లాపూర్ /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని హెచ్ఎంటి కాలనీ పోచమ్మ టెంపుల్ వద్ద ఘనంగా నిర్వహించారు. పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఒక ప్రభుత్వ ఉద్యోగిగా పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో తన చుట్టూ తెలంగాణ ఉద్యోగులకు జరుగుతున్న అవమానాలను సమైక్యవాదులవాదుల అణచివేతలను, కుట్రలను భరించలేక కలత చెంది నాఊపిరి పోయినాసరే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోయాలనుకున్నడు పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ రివాల్ వార్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నడు ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ వాదుల గుండెల్లో మంటను రేకెత్తించింది ఉద్యమం ఉవ్వెత్తుతున్న ఎగిసింది అగ్నికీలలై ఎగిసి పడింది తెలంగాణ ఉద్యమం పోలీస్ కిష్టయ్య ఆత్మార్పణంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని చెప్పక తప్పదు ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రభుత్వానికి పోలీస్ కిష్టయ్య వర్ధంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించి పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల. రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించాబడింది ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి దానికి బిఆర్ఎస్ నాయకులు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్ , బిజెపి నాయకులు గరిగే .శేఖర్ ముదిరాజ్ , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ధమ్మని. కుమారస్వామి ముదిరాజ్, గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పండుగ వెంకటేష్ ముదిరాజ్ , కోల రవీందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళా నాయకురాలు పద్మక్క ముదిరాజ్ , రామకృష్ణ, టి.బాల్ రాజు ముదిరాజ్ ,ఎ. శ్రీనివాస్, సుగ్రీవుడు ముదిరాజ్,పాండురంగ ముదిరాజ్, దమ్మని యశ్వంత్ ముదిరాజ్ , ముదిరాజ్ సంగం సభ్యులు జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాలల సత్తా చాటినా మాల కుల బాంధవులు....

హైదరాబాద్ 'మాలల సింహగర్జన' కు తండో పతండాలుగా తరలి వెళ్లిన మాల జాతి.....




రామగుండం/డిసెంబర్ 01(జనం రిపోర్టర్): హైదరాబాద్ జింఖానా గ్రౌండ్స్ లో ఆదివారం జరుగుతున్న 'మాలల సింహగర్జన' మహాసభకు గోదావరిఖని నుండి పార్టీలకతీతంగా మాల సంఘం నాయకులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మాల జాతి ఐక్యత కోసం, మాలల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న 'మాలల సింహగర్జన' మహాసభకు పెద్దపల్లి జిల్లా నుండి 60 ప్రైవేటు బస్సులు, కార్లు తదితర వాహనాలలో సుమారు ఐదు వేల మంది తరలివెళు న్నట్లు తెలిపారు. గోదావరిఖని నుండి 18 బస్సులు, కార్లలో పార్టీల కతీతంగా సుమారు మూడు వేల మంది హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ముందుగా స్థానిక చౌరస్తాలో పలు బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా బాధ్యులు బద్దం డేనియల్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన వారిలో కన్వీనర్ మద్దెల శ్రీనివాస్, మాల సంఘం నాయకులు గుమ్మడి కుమారస్వామి, దేవ వెంకటేశం, గడ్డం నారాయణ, దొంత శ్రీనివాస్, జేవి రాజు, కత్తెరమల్ల రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, పిట్టల వెంకటి, కొండ కుమార్, సోగాల వెంకటి, కడమండ శ్రీహరి, ఎరుకల నాగరాజు, శ్రీహరి, మాలెం మధు, మల్లెపల్లి నాగేష్, ఎరుకల లక్ష్మణ్ రావు, సంకె అశోక్, గొడిసెల భీమ్ సేన్, దేవి లక్ష్మీనర్సయ్య, నూకల మొండి, దావు రమేష్, నీరటి శ్రీనివాస్, కారం వినయ్, నారమళ్ళ రమేష్, అందుగుల లింగయ్య, గడ్డం శేఖర్, నంది నరేష్, కొడిపెల్లి రాజబాబు తదితరులున్నారు.

## ఏజెన్సీ ఎస్సీలకు హక్కులు కల్పించాలి ,రైతు క్షేమమే - దేశ క్షేమం....

రైతు లేనిదే రాజ్యం లేదు అన్నం పెట్టే రైతన్నలను ఆదుకోవాలి....

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....



రామగుండం/డిసెంబర్ 01(జనం రిపోర్టర్): తాతల తండ్రుల కాలం నుండి ఏజెన్సీ 5వ. షెడ్యూల్డు ప్రాంతాల్లో ఎస్టీలతో మమేకమై నివసిస్తున్న ఎస్సీలకు ఏజెన్సీ పై హక్కులు కల్పించాలని, వారు సాగు చేసుకుంటున్న పోడు భూములకు, సాగుభూములకు హక్కు పత్రాలు ఇప్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ కోరారు. ఆదివారం తెలంగాణ రైతు సంక్షేమ సమితి చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సూర్య కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు సంక్షేమ సమితి 5వ. వార్షికోత్సవ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు క్షేమమే దేశ క్షేమం, పాలకుల నిర్లక్ష్యం వల్ల దేశానికి అన్నం పెట్టే రైతన్న జీవితాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని, అన్నదాతలను ఆదుకోవాలని, అనే తలంపుతో తెలంగాణ రైతు సంక్షేమ సమితి సంఘాన్ని స్థాపించి, రైతులకు అండగా ఉంటూ, రైతుల సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తూ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తమ వంతు సహాయం అందిస్తున్న జస్టిస్ చంద్రకుమార్ ని అభినందించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ దళితుల సమస్యలు వివరించారు. ఏజెన్సీ 5వ. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసిస్తున్న దళితులకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధికి నోచుకోక దయ పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన చెందారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 14,19,21 ద్వారా దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి జీవించే అవకాశం కల్పించిందని , వారికి కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, విద్య, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలు కల్పించాలని రాజ్యాంగం చెబుతోందని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది పాలకులు మారుతున్న కూడా వారి జీవన పరిస్థితి మారడం లేదని గుర్తు చేశారు. జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంక్షేమ సమితి అండగా నిలవాలని వారికి ప్రత్యామ్యాయం చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, కవి రచయిత ఏలేశ్వరం వెంకటేష్ , సామాజిక ఉద్యమకారులు ఉమా మహేశ్వర రావు, ఎరుకల రాజన్న, దుర్గం లింగయ్య, రాష్ట్రంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ జిల్లాల ప్రజా సంఘాల నాయకులు, రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు.....

తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు ఘనంగా నివాళులు.....





రామగుండం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): ప్రపంచంలోనే భారతరత్న ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అద్భుతమని, సీనియర్ ఐఏఎస్ అధికారి మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గోదావరిఖని పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పరికిపండ్ల నరహరి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్, సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పూలే అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరికిపండ్ల నరహరి మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ గురువైన మహాత్మా జ్యోతిరావు పూలే, పేరిట బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని అన్నారు. పూలే అంబేద్కర్ చేసిన సేవలను ప్రజలకు తెలిపి చైతన్యవంతులను చేయాలన్న సదుద్దేశంతో ఆలిండియా అంబేద్కర్ సంఘం చేపట్టిన పూలే అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని పరికిపండ్ల నరహరి అభినందించారు. చాలా గొప్ప కార్యక్రమాన్ని ప్రతి వారం వారం ఈ కార్యక్రమం చేపట్టడం వల్ల అనగారిన వర్గాలను చైతన్యవంతం చేసి, బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన సేవలను అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. అంబేద్కర్ పులేని ఆదర్శంగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు ప్రజలను చైతన్యవంతం చేయడమే భారత రాజ్యాంగానికి ఇచ్చిన గొప్ప గౌరవం అన్నారు.బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం అద్భుతమన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్.వరుణ్ కుమార్, మాట్లాడారు. ప్రజలందరినీ చైతన్యవంతం చేయాలని దేశంతో గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని తెలుగులో అనువదించడం జరిగిందని దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అందరూ సహకరించాలన్నారు. ఒక లక్ష, పూలే, అంబేద్కర్ పుస్తకాలను పంపిణీకి కృషి చేస్తాఅని మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి.భారత రాజ్యాంగం రాసిన బాబా సాహెబ్, తన గురువైన మహాత్మ జ్యోతిరావు పూలే పేరిట లక్ష పుస్తకాలు ప్రింట్ చేయించేందుకు అన్ని విధాల సహకరిస్తానని, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి హామీ ఇచ్చారు.అందుకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, ఆలయ ఫౌండేషన్ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. లక్ష పుస్తకాలు పంపిణీకి కృషి చేస్తున్నట్టు ప్రకటించిన ఐఏఎస్ ఆఫీసర్ నరహరి కి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం కృతజ్ఞతలు తెలిపింది.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీనియర్ జర్నలిస్టు, బొంకూరి మధు, ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ ల అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమాలలో..సింగరేణి ఆర్జీవన్ అడిషనల్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ సిఐ, ఏ ఇంద్రసేనారెడ్డి, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, కార్పొరేటర్ ఐత శివ, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేష్ బాబు, డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రప్రసాద్, సభ్యులు ఆర్నకొండ వెంకటేశ్వర్లు, కన్నం తిరుపతి, మల్కా రామస్వామి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు బూడిద మహేందర్, గొర్రె నర్సింగరావు, ఆకునూరు బాలంకుస్, ఇంటి బిల్లి రవీంద్ర కుమార్, ఉప్పులేటి పవన్ కుమార్, కనకం రమణయ్య, కాష్పాక రాజమౌళి, బొట్ల స్వామి, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లమల్ల నర్సింగ్‌రావుకు గౌరవ డాక్టరేట్

నర్సింగ్ సామాజిక సేవలను గుర్తించిన అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్

ముంబైలో ప్రొ. మధు క్రిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు పొందిన నర్సింగ్‌రావు

సమాజ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం






కుత్బుల్లాపూర్ జనం రిపోర్టర్ డిసెంబర్ 01: నిస్వార్థ సమాజ సేవకుడికి అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ సమాజ సేవకులు, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్, సీనియర్ జర్నలిస్ట్ బొల్లమల్ల నర్సింగ్ రావు చేస్తున్న సామాజిక సేవలను అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ గుర్తించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ అంబాసడర్, చైర్మన్ అండ్ చీఫ్ రెక్టర్ ఆఫ్ ఏయుజీపీ, ఎమినెంట్ సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్ చేతుల మీదుగా బొల్లమల్ల నర్సింగ్‌రావు ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు. హోలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ రౌత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌తో పాటు ఫరాబీ కజఖ్ నేషనల్ యూనివర్సిటి ఛాన్స్ లర్ ప్రొఫెసర్ డాక్టర్ డేమ్ తత్యానమాల్, శ్రీలంక మెడిసిన ఆల్టర్‌నేటివ డైరెక్టర్‌లు రోషన్ మద్దుమగె, సుగత్ కోటిన్‌కదువల పాల్గొన్నారు. దళిత కుటుంబంలో జన్మించిన బొల్లమల్ల నర్సింగ్‌రావు చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకోర్చి జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ.. ఎదుగుతూ సమాజంలో ఉండే పేదవారు, అభాగ్యుల పట్ల ఎంతో కరుణ కలిగి ఉండేవారు. తనకు తోచిన విధంగా పేదలకు సాయం చేస్తుండేవారు. కరోనా సమయంలో సైతం పేదలకు నిత్యావసర సరుకులు, ఆహారం, పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతూ పలువురి ప్రశంసలు పొందారు. తోటి మనిషికి సాయం చేయాలనే తపన నర్సింగ్‌రావులో చిన్నతనం నుండే ఉండేదని ఆయన బంధువులు, స్నేహితులు చెబుతుండేవారు. అంతేకాక నర్సింగ్‌రావు మాలమహానాడు రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ దళితులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుండి పోరాడేవాడు. పాత్రికేయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందారు. నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో స్పందిస్తూ తనకు ఈ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, తన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసిన అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థకు, ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిరుపేదలకు, అభాగ్యులకు మనకు తోచిన విధంగా సహాయం చేయాలని నర్సింగ్‌రావు సూచించారు. అదేవిధంగా తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి నర్సింగ్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెనుకబడిన వర్గాలకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం..

బీసీ కులగణనతో బీసీ వర్గాలకు రాజకీయ అవకాశాలు..

మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కట్టుబడి ఉన్నారు..

స్థానిక ఎన్నికల్లో బీసీల మద్దతు కాంగ్రెస్ పార్టీకే..

నీలం మధు ముదిరాజ్..

కొనరావుపేటలో ఆత్మీయ సత్కారం..

ముఖ్య అతిథులుగా హాజరైన ఆది శ్రీనివాస్, నీలం మధు ముదిరాజ్..

భారీగా హాజరైన మత్స్యకారుల కుటుంబాలు..

తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్యకు ఘన నివాళి..







జిన్నారం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్ని వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం వేములవాడ నియోజకవర్గం లోని కోనరావుపేట మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో మండల మత్స్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ప్రభుత్వ విప్ , వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారితో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిరువురికి ఘన స్వాగతం పలికి సత్కరించారు.. అంతకుముందు వేదికపై తెలంగాణ ఉద్యమకారుడు పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నీలం మధు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో నిర్లక్ష్యం చేయబడ్డ వెనుకబడిన తరగతులైన బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో బీసీ కులగణన ద్వారా జనాభా ప్రతిపాదికన రాజకీయ అవకాశాలు కల్పించే దిశగా నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. బీసీ కులగణన పూర్తయితే బీసీలలో అగ్ర స్థానంలో ఉన్న కులాలన్నీ రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బీసీ బిడ్డల రాజకీయ అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనమంతా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని పార్టీలు ముదిరాజులను నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గౌరవించింది అన్నారు, ముదిరాజ్ ల సమస్యలను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలో వాటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మత్స్యకారుల సంక్షేమానికై మత్స్య శాఖ నుంచి నిధుల కేటాయింపుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మన జాతికి మన బిడ్డలకు గుర్తింపునిచ్చి గౌరవించిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనమంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి మన ఆత్మగౌరవాన్ని నిలుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కీసర శ్రీనివాస్, కాంగ్రెస్ కోనరావుపేట్ మండల్ ప్రెసిడెంట్ ఫిరోజ్ పాషా, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కిచ్చులా ఎల్లయ్య, ఫిషరీస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, దేవరాజు, స్వామి,సురేష్ కుమార్, మత్స్య శాఖ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 3 న అంతర్ జాతీయ దివ్యగుల దినోత్సవం




రేపల్లె /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): రేపల్లె పట్టణ పరిసర ప్రాంత దివ్యాంగ సోదర సోదరీమణులకు డిశంబర్ 3అంతర్జాతీయ దినోత్సవమును పురస్కరించుకొని అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం రేపల్లె వారి ఆధ్వర్యములో ఈనెల 3 న ఉదయం 10.30ని. లకు రేపల్లె ఉపూడి రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మన రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శేఖల మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సారధ్యములో నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమమునకు గౌరవ అధ్యక్షులుగా అనగాని సత్య ప్రసాద్ గారు (రెవిన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శేఖల మంత్రి ), అనగాని శివ ప్రసాద్ జనసేన, బీజేపీ నాయకులు, పురప్రముఖులు అధికారులు, విచేయుదురు కావున దివ్యాంగులు అందరూ పాల్గొనగలరు, ఈ కార్యక్రమంలో మన దివ్యాంగుల సమస్యల గురించి మంత్రివర్యులుకి, అధికారులకు తెలియజేయడం జరుగుతుంది కావున అందరూ రావలసినదిగా కోరుకుంటున్నాము:, దయచేసి ఈ సమాచారం చూసిన వారు తెలియని వారికీ తెలియజేయండి, ఇట్లు, అరుణశ్రీ దివ్యాంగుల సేవా సంక్షేమ సంఘం, రేపల్లె, మీ జానం మురళీ కృష్ణ .

# జాతీయస్థాయి హాకీ పోటీలకు హుజరాబాద్ విద్యార్థినిలు



కరీంనగర్, జనం రిపోర్టర్, డిసెంబర్ 01: జాతీయస్థాయి హాకీ పోటీలకు హుజురాబాద్ పట్టణంలోని మంటో సరి విద్యార్థినిలు ఎంపిక అయ్యారు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో రాష్ట్రస్థాయి అండర్ 14 బాల బాలికల హాకీ పోటీలు 29 30 1 నిర్వహించారు ఫైనల్ మ్యాచ్లో నిజామా జిల్లాపై కరీంనగర్ జిల్లా రెండు గోల్స్ చేసి విజయం సాధించింది ఇందులో మంచి ప్రతిభ కనబరిచిన నిమ్మటూరి మిధున, మాటూరి అవిజ్ఞ, వివేకవర్ధన్ స్కూల్లో చదివే మైటీ ఏంజెల్, సాదుల సహస్ర,ఆల్ ఫోర్స్ పాఠశాలలో 7వ తరగతి చదివే చింతల పరిణిత జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 9వ తేదీ నుండి మధ్యప్రదేశ్లోని మంద్ సౌర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలో పాల్గొంటారు. వీరిఎన్నిక పట్ల హుజురాబాద్ శాశ్వత క్లబ్ గౌరవ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్,కరీంనగర్ జిల్లా హాకీ అసోసియేషన్జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్,హుజురాబాద్ క్లబ్ అధ్యక్షులు కొలిపాకశ్రీనివాస్, క్లబ్ సెక్రటరీఉమయ్య, హాకీ కోచ్ తిరునహరి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధిని రవీందర్రావు,కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, అరెల్లి రమేష్, పిటి వేముల రవికుమార్,శ్యాం కుమార్, తిరుపతి, యూసుఫ్, సజ్జు,జంగం రాజేష్, సబ్బని విక్రం,విక్రమ్, సన్నీ,వినయ్,పరబ్రహ్మం, రాజ్ కుమార్.తోపాటు తదితరులు అభినందించారు.

## ఈ నెల మూడో తేదీ వైఎస్ఆర్సిపి కమిటీలు ఏర్పాటు

రేపల్లె డిసెంబర్ 1 జనం రిపోర్టర్ : ఈనెల 3 వ. తేది మధ్యాహ్నం 3:00 గంటలకు గుళ్ళపల్లి ఈ ఎస్ ఆర్ హాస్పటల్ నందు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ ఇంచార్జ్ డా"ఈవూరు గణేష్ అధ్యక్షతన రేపల్లె పట్టణ కన్వీనర్ అభ్యర్థి మరియు కమిటీల నియామకం చేయుటకు సమావేశం ఏర్పాటు చేయబడుతుంది కావున పట్టణ నాయకులు మరియు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా డా"ఈవూరు గణేష్ తెలియ జేశారు.

## 409 మంది ఫ్యాక్టరీ కార్మికులు వినూత్న నిరసన

### జీడిపిక్కల ఫ్యాక్టరి తెరిపించాలని మోకాళ్లపై నిలుచుని ధర్నా




ఏలేశ్వరం, డిసెంబర్ 01, జనం రిపోర్టర్: గత నెల 16 న అర్ధాంతరంగా మూసివేసిన మండలంలోని చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆదివారం మోకాళ్లపై నిల్చుని ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ ఫ్యాక్టరీ తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ గత 15 రోజులుగా అనేక విధాల ఆందోళన నిర్వహిస్తున్న యాజమాన్యం గాని, ప్రభుత్వం గాని కనీసం చర్చలు కూడా జరపలేదని ఆరోపించారు. 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని వెంటనే ఫ్యాక్టరీ తెరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి వీరబాబు, కే చక్రధర్, ఎం చంటి, ఎస్ జయలక్ష్మి, సిహెచ్ గోవింద్, టి.దేవి, బి అన్నపూర్ణ ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

### దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## సమీరా పుట్టినరోజు వేడుకలు



పొదిలి /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివాహ ది శుభ కార్యాలయాలలో మిగిలిన భోజనాన్ని మరియు వాడని బట్టలను సేకరించి నిరుపేదలకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే ఈ కార్యక్రమంలో భాగంగా పొదిలి కి చెందిన ఎస్ కె రిహాన గారు ఎన్నోసార్లు చీరలను పిల్లల బట్టలను ఫౌండేషన్ కి అందజేస్తూ వచ్చారు ఇటువంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న రిహానా వారి పాప ఎస్.కె సమీరా గారి పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలు మరియు పిల్లల మధ్యలో జరుపుకోవాలని మంచి సంకల్పంతో ఈరోజు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొదిలి కాలేజ్ రోడ్డులో ఒక ఏరియాలో నివసిస్తున్న చిన్న పిల్లలకు స్వీట్లు అందజేసి తదుపరి అక్కడే నివసిస్తున్న అనేకమంది నిరుపేదలకు మరియు చిన్న పిల్లలకు మంచి భోజనం అందివ్వడం జరిగింది. పుట్టినరోజు అంటే పార్టీలు జరుపుకుంటున్న ఈరోజుల్లో మీరు పేదల మధ్యలో వారి పాప సమీరా పుట్టినరోజు చేసుకోవాలన్న ప్రజానా గారికి భోజనం అందుకున్న నిరుపేదలు ధన్యవాదములు తెలుపుతూ అదే విధంగా వారి పాప సమీరా గారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భోజనం అందుకున్న నిరుపేదలు ఆశీర్వదించడం జరిగింది దీని సందర్భంగా ఫౌండర్ నరసింహారావు మాట్లాడుతూ రోజు మనం ఎన్నో పనుల్లో బిజీగా ఉంటాము ఎదుటివారి ఆకలి తీర్చాలన్న ఆశ ఉన్న సమయం లేక మన పనుల్లో తిరుగుతూ ఉంటాము ఇటువంటి కార్యక్రమాల్లో సంవత్సరానికి ఒక్కరోజైనా సరే మీకు దగ్గరలో ఉన్న ఒక్క పేదవాడి ఆకలైన తీర్చే విధంగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ కే రిహానా మరియు వారి పాప సమీరా తోపాటు వాడి కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, రాధ, బ్రహ్మారెడ్డి, శ్రీను, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## ఇంటూరులో ఉచిత పిల్లల వైద్య శిబిరం..



పొన్నూరు డిసెంబర్1. జనం రిపోర్టర్: తెనాలిలోని ప్రముఖ పిల్లల వైద్య హాస్పిటల్ న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామంలో మండల ప్రజాపరిషత్ స్కూల్ నందు ఉచిత పిల్లల వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 100కు పైగా చిన్నారులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.. న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ కుప్పా ఆధ్వర్యంలో ఉదయం 09 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన వైద్య శిబిరంలో ఇంటూరు పరిసర గ్రామాల నుండి చిన్నపిల్లలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.. ఈ వైద్య శిబిరంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాధిక రాజశేఖర్ కుప్పా ,డాక్టర్ కె .టి.ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ అఖిల్ గారపాటి దశాబ్ద కాలం పైగా అనుభవం కలిగిన వైద్య నిపుణుల బృందం చే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.న్యూ లైఫ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ పొన్నూరు లోని ఆదిలక్ష్మి నర్సింగ్ హెూమ్ లో కూడా నిర్వహిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు. పొన్నూరు పరిసర గ్రామ ప్రజలు సంప్రదించి మెరుగైన వైద్యం పొందవలెనని వారు కోరారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి డాక్టర్ ఫణీంద్ర




టి నరసాపురం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ ఫణేంద్ర మాట్లాడుతూ మండలంలో బెంగాల్ తుఫాన్ ప్రభావం వల్ల ప్రస్తుతం వర్షాలు జోరుగా కురుస్తున్నవి కాబట్టి వర్షపు నీరు ఎక్కడ నిల్వ లేకుండా చూసుకోవాలి. గ్రామాలు అంటివ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే జ్వరాలు అతిసారా వంటివి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రభుత్వ వైద్య అధికారి తెలియజేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అలాగే వర్షాల్లో తడవకుండా ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు. కాచిన చలార్చిన నీళ్లు త్రాగాలని సూచించారు. చిన్నపిల్లలు ఎవరో కూడా వర్షంలో తిరగకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.



# ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి....

### రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి...



రామగుండం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రోటోకాల్ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ తో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ హెలిపాడ్ వద్దకు చేరుకున్న మంత్రుల బృందానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ధాన్యం కొనుగోలు పై అధికారులు తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మన రైతులు పండించారని మంత్రి తెలిపారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందని అన్నారు. డిసెంబర్ 4న. సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులు, ఇంటర్మీడియట్ గోదాములకు తరలించాలని, వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలని అన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని అన్నారు. సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. తక్కువ ఖర్చుతో రైతులకు సాగు నీరు అందించే పనులు ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఉత్తమ్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటూ, కాస్ట్ బెనిఫిట్ నిష్పత్తి సానుకూలంగా ఉన్న పనులను సంబంధిత ఎమ్మెల్యే లతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రతిపాదనలు సమర్పించాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. రోళ్ళ వాగు ప్రాజెక్టు సంబంధించి అటవీ భూముల సేకరణ ప్రక్రియ నీటి పారుదల శాఖ భూ సేకరణ, ఆర్ %౭% ఆర్ కోసం ప్రత్యేకంగా కేటాయించిన అధికారితో సమన్వయం చేస్తూ పూర్తి చేయాలని అన్నారు. రోళ్ళ వాగు పై క్షేత్రస్థాయి నివేదిక అందించాలని మంత్రి ఆదేశించారు. మన రాష్ట్రంలో ప్రస్తుత ప్రాజెక్టులలో సాగు నీరు ఎంత ఉంది, యాసంగి పంటకు ఎంత విడుదల చేస్తాం అనే అంశంపై సమగ్ర ప్రణాళిక తయారు చేసి రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించి భూ సేకరణ కోసం అవసరమైన నిధులు వెంటనే విడుదల చేస్తామని, గౌరవెల్లి కాల్వ పనులు త్వరగా చేపట్టేలా స్థానిక రైతులతో మాట్లాడి కోర్టు కేసు విత్ డ్రా చేయించాలని మంత్రి ప్రజాప్రతినిధులను కోరారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లు 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టులు కాల్వల ఆపరేషన్, నిర్వహణ కు నిధులు కేటాయించలేదని, ప్రస్తుతం కాల్వల మరమ్మత్తు పనులు అవసరమైన చేపట్టి పూర్తి చేస్తామని అన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని మంత్రి సూచించారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న చెరువుల మరమ్మత్తు పనులు ప్రతిపాదనలు తయారు చేయాలని, వచ్చే వానకాలం నాటికి ఆ చెరువులను బాగు చేయాలని మంత్రి ఉత్తమ ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించడంతో రైతులకు అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని , గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందని అన్నారు. వరదల సమయంలో మరమ్మత్తుకు గురైన చెరువులను బాగు చేయాలని, జిల్లాలో ఉన్న చిన్న లిఫ్టుల నిర్వహణ నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారని అన్నారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు, గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్ ను కలెక్టర్, ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని అన్నారు. మెస్ చార్జీల బిల్లులను గ్రీన్ చానేళ్ళ ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళేశ్వరం ప్యాకేజీ 9 పనులు, మలక్ పేట రిజర్వాయర్ కాలువ, అప్పర్ మానేరు పనులు ప్రాధాన్యత అందించాలని కోరారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్



సింగ్ మాట్లాడుతూ...గత ప్రభుత్వంలో రైతులు ఎంతగానో ఇబ్బంది పడ్డారని అన్నారు. అయితే మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు పండించిన పంటను కోతలు లేకుండా కొనుగోలు చేశామని అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వ విధానాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా వరి సన్నాలకు బోనస్ ఇవ్వడం మరింత హర్షనీయమని అన్నారు. రైతులను ఆదుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు. అదేవిధంగా అధికారులు సైతం ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పనిచేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం మంత్రుల బృందం సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పాల్గొనే యువ శక్తి సభా స్థలిని పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ముఖ్య మంత్రి సభ నిర్వహణ, సాగునీటి ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు, సన్న రకం వడ్లకు బోనస్ వంటి అంశాల పై తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ , రెవెన్యూ డివిజన్ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరకట్నం వేధింపులకు ఆత్మహత్యకు గురైన దీప్తి....



రామగుండం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో ఉండే దీప్తి 28 సంవత్సరాలు అనే యువతి, 2021 సంవత్సరంలో ఆటోనగర్ ఎన్టిపిసికి చెందిన అహర్వార్ నరేందర్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకున్నది. వారికి ఒక కొడుకు సంతానం, గత కొన్ని రోజులుగా దీప్తిని ఆమె భర్త నరేందర్ ఏ పని చేయకుండా ప్రతిరోజు తాగి వచ్చి 20 లక్షలు కట్నం తీసుకురమ్మని శారీరకంగా, మానసికంగా వేధించడంతో వేధింపులు భరించలేక, శనివారం మధ్య రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలి తండ్రి దేవరకొండ దివాకర్ ఫిర్యాదు మేర కు, ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేయాగా, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ తదుపరి విచారణ చేపట్టనైనది.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేత



అమరచింత (నర్వ) డిసెంబర్ 1 జనం రిపోర్టర్: నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన బి అనూష మొదటి,తేజస్విని రెండవ,టి ప్రవళిక మూడవ స్థానాలలో నిలిచారు.గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు నర్వ మండల విద్యాధికారి ఎన్ రామకృష్ణ అభినందిస్తూ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఇలాంటి మరెన్నో పోటీ పరీక్షలలో పాల్గొని గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్,మన్యం, ప్రకాష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### ఐక్య ఉద్యమాల ద్వారానే

## సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం.....

### ఐ కృష్ణ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టిజిఎల్బికె ఎస్.ఐఎఫ్టియు....




రామగుండం /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): 8వ.కాలనీ యూనియన్ కార్యాలయంలో అర్జీ టు డివిజన్. తెలంగాణ గోదావరిలోగా బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టియు కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ. మాట్లాడుతూ.. సింగరేణిలో ఎన్నికలు జరిగి సంవత్సరం గడుస్తున్న గని కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయన్నారు.మొన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో సమస్యలు పరిష్కారం అవుతాయని కార్మికులు ఎదురు చూశారని, ఈ స్ట్రక్చర్ మీటింగ్లో ఎలాంటి పురోగతి జరగ లేదన్నారు. గుర్తింపు సంఘం నాయకులు యాజమాన్యంపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉండే కానీ,ఎలాంటి ఒత్తిడి చేయకుండా యాజమాన్యం చెప్పిన వాటికి తల ఊపి రావడం జరిగిందన్నారు. ప్రధాన సమస్యలైన కార్మికుల సొంత ఇంటి కల, 20 లక్షల వడ్డీ లేని రుణం,మారుపేర్ల మార్పిడి నెరవేర్చలేదన్నారు. మారుపేర్లతో పెండింగ్ లో ఉన్న ఉద్యోగులు కార్మికులపై వేధింపులు కొనసాగుతున్నాయని, ఇవేకాక గని కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.నిత్యం కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం, గుర్తింపు సంఘం ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమన్నారు.గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దీర్ఘకాలిక ప్రణాళిక బద్ధమైన ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్, బి అశోక్, ఆర్జీ టు డివిజన్ నాయకులు కొల్లూరి తిరుపతి, ఏ చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాజయ్య, రవికుమార్, రాజు రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటర్ల సర్వీస్ వైర్లను దొంగిలించిన దుండగులు

### అహర్నిశలు కష్టపడే మాకు రక్షణ కల్పించాలంటూ రైతుల ఆవేదన..

రామడుగు,జనం రిపోర్టర్, డిసెంబర్ 01: వరద కాలువ వెంబడి ఉన్న వ్యవసాయ మోటార్ల సర్వీస్ వైర్లను దుండగులు దొంగిలించిన సంఘటన రామడుగు మండలం కేంద్రంలోని గాయత్రీ పంప్ హౌస్ పరిసర ప్రాంతాల్లో చోటు చేసుకుంది.రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామం నుండి గాయత్రి పంప్ హౌస్ ద్వారా నీరు వరద కాలువ, మధ్య మానేరు జలాశయం కు ఇరిగేషన్ శాఖ అధికారులు నీటిని అప్పుడప్పుడు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటు గాయత్రి కాల్వ అటు వరద కాలువ వెంబడి ఉన్న ఆయా ప్రాంతాలలో కాలువల నుండి రైతులు తమ పొలాలకు మోటార్ల ఏర్పాటు చేసుకొని పైపు లైనుల ద్వారా సాగునీటిని పంటాలాలకు తరలిస్తున్నారు.కాగా కాల్వలు నిర్మించినప్పటినుండి తరచూ దొంగలు అర్ధరాత్రి పూట కాల్వల వెంబడి సంచరిస్తూ వ్యవసాయ మోటార్లు,సర్వీస్ వైర్లు చోరీ చేస్తున్నారు.గతంలో రామడుగు మండలం శ్రీరాములపల్లి షానగర్ పందికుంటపల్లి దత్తోజిపల్లి లక్ష్మీపూర్ గ్రామాలలో రైతులకు సంబంధించిన మోటార్లు సర్వీస్ వైర్లు దొంగలు ఎత్తుకుపోయిన సంఘటనలు పలుసార్లు జరిగాయి.ఈ ఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్లో సంఘటనలు జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా మళ్లీ శుక్రవారం రాత్రి దత్తోజిపల్లి గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 17 మంది సర్వీస్ వైర్లు రామడుగు కు చెందిన మరికొంతమంది సర్వీస్ వైర్లు మోటార్లు దొంగలు ఎత్తుకెళ్లారని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఇలా ఎన్నోసార్లు దొంగలు చోరికి పాల్పడుతున్నప్పటికి స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో చెర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పోలీసులు దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## క్రైస్తవ సోదరులకు అన్నదాన కార్యక్రమం



ఆత్మకూర్ /డిసెంబర్ 01(జనం రిపోర్టర్): మక్తల్ నియోజకవర్గం ఆత్మకురు మునిసిపల్ కేంద్రంలోని స్థానిక 6వ వార్డులో ఎంబి చర్చి నందు క్రైస్తవులు అతిపెద్ద పండుగ అయిన క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు గొల్ల రామకృష్ణ యాదవ్ 150 మందికి అన్నదాన కార్యక్రమం చేసి భారతదేశ యొక్క ఔన్నత్యాన్ని చాటుకున్నారు. కుల మతాలకు ఎప్పుడు అతీతం కాదని అందరూ సమానులేనని ఈ అన్నదాన కార్యక్రమంతో తెలుస్తుందఅన్నారు.. ఈ సందర్భంగా పాస్టర్ జెర్మియా మాట్లాడుతూ ఆత్మకూరులో ఇప్పటివరకు ఎప్పుడు కూడా కులమతాలకు ఆత్మకూరు ప్రజల భేద చెప్పలేదని అదేవిధంగా కూడా మమ్మల్ని ఆదరించాలని మమ్మల్ని ఆదరించిన ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఎల్లప్పుడూ కరుణామయుడు అయిన ఏసుక్రీస్తు ఆశీర్వాదం ఎప్పుడూ ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొనడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రామకృష్ణ కుటుంబ సభ్యులను ఉద్దేశించి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది.

## నివాసరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్

### మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్




హసన్ పర్తి మండలం డిసెంబర్ 1 జనం రిపోర్టర్: 60 లక్షల మందికి టిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు ఆప్తుడు శ్రీనివాస్ రెడ్డి బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున శ్రీనివాస్ రెడ్డి కి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, శాసనమండలిలో బీఆర్ఎస్ పార్టీ సభాపక్ష నేత, ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, మాజీ శాసనసభ్యులు నన్నపనేని నరేందర్,హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. మన అధినేత కేసీఆర్ కి వెన్నంటి నడిచి,పార్టీకి సుదీర్ఘ కాలం సేవలందించిన మాజీ ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు పార్టీకి శ్రీనివాస్ రెడ్డి 20 ఏళ్ల పాటు సేవలందించినందుకు పార్టీ ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు శ్రీనివాస్ రెడ్డి తొలి, మలిదశ ఉద్యమకారుడని అన్నారు ప్రభుత్వ ఉద్యోగిగా, తెలంగాణ భవన్ ఇన్చార్జిగా, ఎమ్మెల్సీగా వారి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. శ్రీనివాస్ రెడ్డి పార్టీకి సేవలందించడంలో తోడ్పడిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఓరుగల్లు బిడ్డగా శ్రీనివాస్ రెడ్డి ఉద్యమ వ్యాప్తికి, బీఆర్ఎస్ పార్టీకి ఎంతగానో తోడ్పాటునందించారని అన్నారు శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలకు కృతజ్ఞతగా మెమోంటో అందించి, శాలువాతో సత్కరించి, పూలమాలవేసి కృతజ్ఞతలు తెలిపారు పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంగాల విక్టర్ బాబు, రఘు, నదునూరి నాగరాజ్, దామర సాగర్, పోగుల రమేష్, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ కిష్టన్న వర్ధంతిని అధికారికంగా జరపాలి

### ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం నెలకొల్పాలి

### జిట్టవేణి రాజు ముదిరాజ్



రామడుగు,జనం రిపోర్టర్,డిసెంబర్ 01: మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్నగా పిలవబడుతున్న పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపాలని రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేని రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు.పోలీస్ కిష్టన్న 15వ వర్ధంతిని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో ముదిరాజ్ కుల బాంధవులతో కలిసి కిష్టన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో భాగంగా 18 సంవత్సరాల పాటు పోలీస్ కానిస్టేబుల్ గా అత్యంత ప్రతిభవంతంగా పనిచేసి ప్రతిష్టాత్మక ఉమేష్ చంద్ర స్మారక అవార్డుతో పాటు 15 సార్లు ప్రశంసా పత్రాలు అందుకున్న కిష్టన్న తెలంగాణ ఏర్పాటు సాధ్యం కాదేమోనన్న బాధతో తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మ బలిదానానికి పూనుకున్నారని తెలిపారు.కిష్టన్నకు ఎలాంటి ఆర్థిక మానసిక సమస్యలు లేకపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో తొలి అమరుడు గా చరిత్రలో నిలిచిపోయారన్నారు.పోలీస్ కిష్టన్న బలిదానం కామారెడ్డి లోని మారుమూల ప్రాంతంలో చోటు చేసుకోవడంతో రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకోక పోవడంతో పాటు మీడియా దృష్టిని ఆకర్షించలేదని, అందువల్లనే శ్రీకాంత్ చారి ఆత్మార్పణ ఘటన తొలి అమరునిగా ప్రభుత్వ రికార్డుల్లో నమోదయిందన్నారు.ఇకనైనా ప్రభుత్వం పోలీస్ కిష్టన్న ను తొలి అమరునిగా నమోదు చేసి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం నెలకొల్పి, అధికారికంగా కిష్టన్న వర్ధంతిని జరపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మామిడి కుమార్, సామంతుల తిరుపతి, సామంతుల కార్తీక్, బాసవేని శ్రవణ్ కుమార్, నీలం దేవయ్య, బాసవేని మధు, జిట్టవేణి హనుమంతు, మామిడి అంజయ్య, మామిడి కొండయ్య, జిట్టవేణి మల్లయ్య, మన్నె రవి, బసరవేని కళ్యాణ్, దండవేని తిరుపతి, బినవేని మల్లేశం, గ్రామస్తులు ఎడవల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1 (జనం రిపోర్టర్): 60 నుంచి 70 ఏళ్ల వయసులో కూడా అథ్లెటిక్స్ లో పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలవడం అభినందనీయం అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్అన్నారు. ఈరోజు నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లాలిఆధ్వర్యంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్ఏపీ కళాశాల గ్రౌండ్లో నిర్వహించిన అథ్లెటిక్స్ కార్యక్రమాన్ని చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ అథ్లెటిక్స్ కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్, పరిగి నియోజకవర్గాల నుండి వచ్చిన 30 నుంచి 70 ఏళ్ల లోపు వయసున్న వారు ఉత్సాహంగా పాల్గొన్నారు.



ఈ సందర్భంగా త్రోస్, జంపింగ్, 100, 200 మీటర్ రన్నింగ్, 800, 1500 మీటర్ రన్నింగ్, 5%ఖవీ, 10ఖవీ% రన్నింగ్, 5%ఖవీ% వాకింగ్ లాంటి 22 రకాల ఈవెంట్స్ నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు వెల్లడించారు. వికారాబాద్ జిల్లా నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అథ్లెటిక్స్ లో ఫస్ట్, సెకండ్ వచ్చి సెలెక్ట్ అయిన వారికి సర్టిఫికెట్స్ ఇచ్చి హైదరాబాద్ గచ్చిబౌలిలో జనవరి 4, 5వ తేదీలలో జరగబోయే స్టేట్ కాంపిటీషన్స్ కి పంపడం జరుగుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు కే.సత్తయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, వికారాబాద్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, సెక్రెటరీ తస్వర్ అలీ, నాయకులు హఫీజ్, నర్సోత్తమ్ రెడ్డి, నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే.సత్తయ్య గౌడ్, జిల్లా సెక్రటరీ ఏమ్.అశోక్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు



చొప్పదండి,జనం రిపోర్టర్,డిసెంబర్ 01: తెలంగాణ ఏర్పాటు సాధ్యం కాదేమోనన్న బాధతో తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మ బలిదానానికి పూనుకున్న కిష్టన్న ను తెలంగాణా తొలి అమరుడిగా గుర్తించి ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలనిమత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్,ఉపాధ్యక్షులునూనె శేఖర్ లు అన్నారు.మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున తెలంగాణ మలిదశ తొలి అమరుడైన, పుట్టకొక్కుల అలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు,వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులునూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, కుల పెద్దలు గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను,ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య,పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య పాల్గొన్నారు.

### మాలల ఆత్మగౌరవ సభకు బయలుదేరిన

## ఉమ్మడి మండలాల నాయకులు



అమరచింత/ ఆత్మకూర్/ వనపర్తి డిసెంబర్ 1 జనం రిపోర్టర్: ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహగర్జనకు వనపర్తి జిల్లా అమరచింత ఆత్మకూర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమి తి నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అమరచింత ఆత్మకూరు మండలాల కన్వీనర్లు వేద విష్ణు రఘురాం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ రిజర్వేషన్లు మాలవర్గ వారు అనుభవిస్తున్నారని చేస్తున్న ఆరోపణలను రుజువు చేసేందుకే బాలుడు సినిమా గర్జన మహాసభను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాలల జనాభా ప్రకారం హక్కులు రావాలని రాజ్యాంగం ప్రకారం వర్గీకరణ జరగాలని అప్పటివరకు వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తూనే ఉంటామని అన్నారు. ప్రాంతాలవారీగా చాలా మాదిగలు ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా వెనుకబడి ఉన్నారని రిజర్వేషన్లు ఎలా డివైడ్ చేస్తారని ప్రశ్నించారు. మాల మాదిగల ఐక్యంగా జనాభా ప్రాతిపదికన పోరాడి రిజర్వేషన్లను పెంచుకునేందుకు పోరాటం నిర్వహించాలని సూచించారు. హైదరాబాద్కు తరలి వెళ్లిన వారిలో నాయకులు వెంకటస్వామి రామస్వామి శేఖర్ రమేష్ గంగన్న నరేష్ కుమార్ ప్రశాంత్ బబ్లు పవన్ నవీన్ కుమార్ కురుమూర్తి వెంకటరమణ ఎర్ర శ్రీను ఆనందు నరేష్ బాలరాజు కళ్యాణ్ శ్రీకాంత్ చందు మహేష్ ఉన్నారు.



## రాష్ట్ర స్థాయిలో జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జిల్లా వాసి ఎండి. మోసిన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 1 (జనం రిపోర్టర్): జిల్లా వాసులు,తోటి ఉపాధ్యాయుల నుండి కురుస్తున్న ప్రశంశల వర్ష- అవార్డు పొందడం అదృష్టంగా భావిస్తున్నా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్ వృత్తులన్నింటిలో అత్యుత్తమ వృత్తి ఉపాధ్యాయ వృత్తి, ఉపాధ్యాయుడు మరో బ్రహ్మ. అజ్ఞానాంధకారాన్ని తొలగించి బోధన వెలుగు కిరణాలతో విద్యార్థుల జీవితంలో ప్రగతి బాటలు వేసి జీవితపు ఉన్నత శిఖరాలకు అధిరోహింపజేసే శక్తి ఉపాధ్యాయుల సొంతం.అందులో కొందరు ఉపాధ్యాయులు మాత్రం ప్రపంచ పటం మీద కలకాలం నిలిచేందుకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల శ్రేయస్సు, సమాజ శ్రేయస్సుకు పాటుబడుతుంటారు. అలాంటి తపన కలిగిన ఉపాధ్యాయులలో ఒకరైన వికారాబాద్ జిల్లా వాసి ఎం.డి.మోసిన్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం విశేషం.హైదారాబాద్ నగరంలోని త్యాగరాయ గాన సభ కళామందిరంలో ఆదివారం విద్య బోధనే దైవ ప్రార్థనగా భావిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు నాద మునుల రామారావు, ప్రధాన కార్యదర్శి అభినందన, పలువురు ప్రముఖులు ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్ ఘనంగా సన్మానించి అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తిలో



భాగంగా బోధనా ప్రక్రియలో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం తో పాటు పేద విద్యార్థులకు చేయూతనందిస్తూ, వారిని మంచి మార్గంలో నడిపిస్తూ జ్ఞాన నంది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం అభినందనీయం అన్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ గురువు స్థానానికి ఉన్న గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మె రుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే బృహత్ సంకల్పంతో విద్యా బోధన అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని గుర్తు చేశారు.

### కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు రుణపడి ఉంటా: ఉపాధ్యాయుడు ఎండి. మోసిన్

రాష్ట్రస్థాయిలో తనకు మొట్టమొదటిసారి అవార్డు రావడం అదృష్టంగా భావిస్తున్నాను.పిల్లల పెంపకం అనేది కుటుంబ సభ్యులపై ఆధారపడి ఉంటుంది.కుటుంబ సభ్యులు ఎలా ఉంటే పిల్లలు కూడా అలాగే ఉంటారు.కావున నన్ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులకు, విద్య నేర్పిన గురువులకు ఎల్లప్పుడూ ఉంటాను.అవార్డు పొందిన సందర్భంగా విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు,స్నేహితులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పశ్చిమాసియాకు 'శాంతి' ఊపిరి




ఏడాదికి పైగా యుద్ధంతో ఛిన్నాభిన్నమవుతున్న పశ్చిమాసియాలో మళ్లీ శాంతి, స్థిరత్వం నెలకొంటాయన్న ఆశ కలుగుతోంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లాల మధ్య కాల్పుల విరమణకు తాత్కాలిక ఒప్పందం కుదరడం చెప్పుకోదగిన పరిణామం. ఈ ఒప్పందం బుధవారం తెల్లవారు జాము నుంచి అమలు లోకి వచ్చింది. దీంతో పశ్చిమాసియా కాస్త ఊపిరి పీల్చుకుంటోంది. ఇజ్రాయెల్ దాడులు నిలిచిపోవడంతో లెబనాన్ రాజధాని బీరుట్‌లో సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ జరిపిన దాడులతో లెబనాన్‌లో సుమారు 12 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. తమ ఇళ్లు వాకిలి విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు తరలివెళ్లారు. వారంతా తిరిగి తమ నివాసాలకు చేరుకోడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే దక్షిణ లెబనాన్‌లో ప్రవేశించడానికి ఇంకా అనుకూల పరిస్థితులు ఏర్పడలేదు. దక్షిణ లెబనాన్‌లో అనేక ప్రాంతాలను ఖాళీ చేయాలని గతంలో ఇజ్రాయెల్ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు ఇంకా అమలులో ఉన్నాయని ఇజ్రాయెల్ అరబిక్ మిలిటరీ చెబుతోంది. కానీ ఈ హెచ్చరికలను నిర్వాసితులు పట్టించుకోవడం లేదు. టైర్, పరిసర గ్రామాలకు అనేక మంది తిరిగి రావడం ప్రారంభమైంది. ఇజ్రాయెల్ హెజ్‌బొల్లా మధ్య గత ఏడాది అక్టోబర్ నుంచి సాగుతున్న పోరాటంతో ప్రాణ నష్టమే కాదు, ఆస్తుల నష్టం కూడా అపారంగా సంభవించింది. ఈ పోరులో 4 వేలకు పైగా మృతి చెందగా, వీరిలో 3823 మంది లెబనాన్ వాసులే ఉన్నారు. అదీ కూడా సామాన్య పౌరులే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌లో 47 మంది సాధారణ పౌరులు మృతి చెందగా, 80 మందికి పైగా ఇజ్రాయెల్ సైనికులు మృతి చెందారు. హెజ్‌బొల్లా మిలిటెంట్లనే లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేసినప్పటికీ, లెబనాన్‌లో ఆస్తి నష్టం 850 కోట్ల డాలర్ల వరకు సంభవించింది. దాదాపు లక్ష ఇళ్లు ధ్వంసమయ్యాయి. అటు ఇజ్రాయెల్‌లోనూ దాదాపు 5683 ఎకరాల మేర పంటలు, చెట్లు అగ్నికి బూడిదయ్యాయి. లెబనాన్‌లో 12 లక్షల మంది, ఇజ్రాయెల్‌లో 46,500 మంది తమ ప్రాణాలు కాపాడుకోడానికి ఇళ్లను వదిలి వెళ్లి సురక్షిత ప్రాంతా ల్లో తలదాచుకోవలసి వచ్చింది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ బలగాలు సుమారు 14 వేల దాడులు చేయగా, ఇజ్రాయెల్‌పై హెజ్‌బొల్లా 2 వేలకు పైగా దాడులు చేసింది. అయితే గాజాపై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగేటట్టు లేదు. ఇప్పటి వరకు గాజాలో ఇజ్రాయెల్ దాడుల వల్ల 44 వేల మంది ప్రాణాలు కోల్పోగా, మరో 1.04 లక్షల మంది క్షతగాత్రులయ్యారు. మృతుల్లో 70% మంది మహిళలు, చిన్నారులు ఉన్నారు. ఇజ్రాయెల్ హమాస్ మధ్య యుద్ధం గాజాలో మారణకాండకు కారణమైంది. అమానవీయ చర్యలతో పాటు, ఆకలిచావులు వంటి యుద్ధ నేరాలకు ఇజ్రాయెల్ పాల్పడినట్టు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) గుర్తించింది. అందుకనే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గల్లాంట్‌పై అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఈ అరెస్ట్ వారంట్‌ను రద్దు చేయాలని కోరుతూ ఇజ్రాయెల్ ఐసిసిని ఆశ్రయించింది. న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. అయినా నెతన్యాహులో పశ్చాత్తాపం అన్నది కనిపించడం లేదు. పైగా ఐసిసినే బెదిరించేలా వ్యాఖ్యలు చేస్తున్నారు. తమ అభ్యర్థనను కోర్టు తిరస్కరిస్తే ఐసిసి తమకు వ్యతిరేకంగా ఎంత పక్షపాతంతో వ్యవహరిస్తుందో అమెరికాతో సహా తమ మిత్రదేశాకు తెలుస్తోందని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇదిలా ఉండగా, లెబనాన్, ఇజ్రాయెల్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ సేనలు, హెజ్‌బొల్లా మూకల మధ్య పరస్పర దాడులు ఇక జరగకుండా తాజాగా తాత్కాలిక సంధి కుదిర్చామని, ఇది శాశ్వత విరమణకు నాంది పలుకుతుందన్న ఆశాభావాన్ని అమెరికా వెలిబుచ్చింది. యుద్ధాలతో ఎవరికీ భద్రత ఉండబోదని అమెరికా నీతి సూత్రాలు వల్లించడం రొయ్యల మొలతాడు కట్టుకున్న పిల్లి మంత్రాలు వల్లించినట్టు అవుతుంది. గత ఏడాది కాలంలో ఇజ్రాయెల్ పోరుకు ఇంధనంగా దాదాపు 1800 కోట్ల డాలర్లను అమెరికా సమకూర్చడం దేనికోసమో అమెరికాయే సమాధానం చెప్పాల్సి ఉంది.అంతేకాదు గాజాపై దాడులు ముమ్మరం అయ్యాక బైడెన్ యంత్రాంగం యుద్ధ విరమణకు రాజీప్రయత్నాలు చేయలేదు సరికదా ఒక ఆయుధ వ్యాపారి పాత్ర వహించింది. దాదాపు వంద ఆయుధ ఒప్పందాలను కుదుర్చుకున్నట్టు వెల్లడైంది. మరోవైపు రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తున్నా నివారించడానికి అమెరికా ఎలాంటి చొరవ తీసుకోవడం లేదు. పైగా ఉక్రెయిన్‌కు అండగా నిలిచి యుద్ధాన్ని రావణకాష్ఠంలా మారుస్తోంది. మరికొన్నిరోజుల్లో అధికార పీఠం నుంచి వైదొలగుతున్న సమయంలో బైడెన్ ప్రభుత్వం కీవ్‌కు మరింత ఆయుధ సాయం అందించడానికి సిద్ధమవుతోంది. ట్రంప్ అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్‌ను బలోపేతం చేయాలన్న నిశ్చయంతో బైడెన్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ట్రంప్ అధికారం చేపడితే ఉక్రెయిన్‌కు ఎలాంటి సాయం అందకపోవచ్చని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల భయాన్ని వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దాదాపు 725 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను ఉక్రెయిన్‌కు అందించడానికి అమెరికా ప్రస్తుత ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ప్యాకేజీలో ల్యాండ్‌మైన్స్, డ్రోన్లు, స్టింగర్ క్షిపణులతోపాటు హైమొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్స్‌ను అందించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే అమెరికా తన ఆయుధ నిల్వల కేంద్రంలో ఆయుధాలను, మందుపాతరలను ఉక్రెయిన్‌కు భారీగానే అందించింది. ఈ విధమైన పక్షపాత వైఖరితో యుద్ధాలను ఎగదోయడం కన్నా పశ్చిమాసియాలో శాంతిస్థాపనకు ప్రయత్నించే బాధ్యత అమెరికాదే.

### ఎన్టిపిసి లోని యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం లో

## గుర్తుతెలియని దొంగలు.....

### ఏటీఎం ను పగలగొట్టి చోరీకి విఫల యత్నం...



రామగుండం /డిసెంబర్ 02, జనం రిపోర్టర్: 2024 న. రాత్రి తెల్లవారుజామున ఎన్టిపిసి లోని యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం లో గుర్తుతెలియని దొంగలు ఏటీఎం ను పగలగొట్టి, చోరీకి విఫల యత్నం చేసిన విషయమై బ్యాంక్ మేనేజర్ గుంటుక. రణధీర్ ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకునీ విచారణ చేపట్టారు . తదుపరి ఎన్టిపిసి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన టి.ఉదయ్ కిరణ్ , గోదావరిఖని ఏసీపి ఎం.రమేష్ సూచనల మేరకు, రామగుండం సిఐ టి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో.. నిందితులు తుమ్మల మధు తండ్రి పేరు రమేష్ నివాసం నందిగామ కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్, బండ్ల అబ్రహం తండ్రి పేరు జ్ఞానం నివాసం నందిగామ కృష్ణా జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లను, అత్యంత చాకచక్యంగా పట్టుకుని వారి వద్ద నుండి నేరం చేయుటకు ఉపయోగించిన లారీ, ఇనుప సుత్తి, జర్కిన్సు, మంకీ క్యాప్ లు, మాస్కులు , బ్లౌజ్జులు, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరిచారు . నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుళ్లు టి.అంజయ్య జె.శ్రీనులను, సిఐ అభినందించారు.

## తాళ్లపాలెంలో కోదండ రామునికి కర్పూర హారతి





పొన్నూరు /డిసెంబర్ 02, జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో శనివారం శ్రీ కోదండ రామాలయం వద్ద కార్తీక మాసం చివరి వారం సందర్భంగా పోకల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదండ రాముని సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కర్పూర హారతి వెలిగించి భక్తులు ప్రదక్షిణలు చేశారు. ఈ కార్యక్రమంలో పోకల పెద్ద చలమయ్య, పోకల పెద్ద వెంకట నరసయ్య, పోకల చిన్న వెంకట నరసయ్య, పోకల సుధాకర్, పోకల ఉదయ్ కుమార్, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

## ఇటలీలో కార్మికవర్గం కన్నెర్ర

### మెలోనియా బడ్జెట్‌కు వ్యతిరేకంగా దేశ వ్యాపిత సమ్మె

రోమ్: ఇటలీలో కార్మిక వర్గం అపూర్వమైన సమ్మె చేసింది. పచ్చి మితవాది మెలోనియా ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా ఇటలీలోని కార్మిక సంఘాలన్నీ కలసి శుక్రవారం 8 గంటల సార్వత్రిక సమ్మె చేశాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె వల్ల దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసులు స్తంభించిపోయాయి. స్కూల్స్, ఆస్పత్రులు, స్థానిక రవాణాకు తీవ్ర అంతరాయమేర్పడింది. ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుండడం, తక్కువ వేతనాలు, ప్రజా సేవలను నిర్వీర్యం చేయడం వంటి చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు. దేశంలో వేతనాలు తక్కువగా ఉండడం వల్ల చాలా మంది ఇతర దేశాలకు వెళ్లిపోతున్నారని, దీని వల్ల హెల్త్ కేర్ సెక్టార్‌లో నర్సుల కొరత తీవ్రంగా ఉందని రోమ్‌కు చెందిన కార్యకర్త అన్నా సల్సా చెప్పారు. సిబ్బంది తక్కువగా ఉన్నారని ఒకరికి రోజుకు రెండు మూడు షిఫ్టులు వేస్తున్నారని అన్నారు.

## పవన్ మాటల్లో తప్పేముంది.. మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు



**అమరావతి,:**కాకినాడ పోర్టు పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్న మాటల్లో తప్పేముందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. గత ప్రభుత్వం పై విమర్శలు చేసారు. ఈ సందర్భంగా ఎందుకు కాకినాడ పోర్టు పై దృష్టి సాధించడం అనేది అందరూ తెలుసుకోవాలని.. గత ఐదేళ్లలో ఎవరిని పోర్టు లోపలికి అనుమతించలేదని తెలిపారు లోపల ఎలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి ఎటువంటి బోట్లు వస్తున్నాయి అధికారులు ఎవరెవరున్నారని తెలుసుకోవడానికి కనీసం మీడియా వారిని కూడా అనుమతించలేదని చెప్పారు. కాకినాడ పోర్టు నుంచి గత మూడేళ్లలో దుర్మార్గంగా 1,31,18,346 మెట్రిక్ టన్నుల బియ్యం ఎగుమతి అయ్యాయభుత్వం ప్రతి కుటుంబానికి ని స్పష్టం చేశారు. కరోనా సమయంలో కేంద్ర ప్రఉచితంగా బియ్యం సరఫరా చేయమని ఆదేశాలు ఇస్తే.. దాదాపు 6300 కోట్ల రూపాయల బియ్యం లెక్కలు చూపించి ఇక్కడ నుంచి తరలించేశారని.. ప్రభుత్వానికి ప్రతి కిలోకి 43.40 ఖర్చయ్య బియ్యాన్ని వీళ్లు క్షేత్రస్థాయిలో పది రూపాయలకే తీసుకొని వెళ్ళిపోవడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ మాటల్లో తప్పేముందని దేశభద్రతను కూడా గత ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. రేపు అక్కడి నుంచి గంజాయి స్మగ్లింగ్ జరగదని రూల్ ఉందా అని ప్రశ్నించారు.

# సభ సజావుగా సాగేనా?

పార్లమెంటులో నాలుగు రోజులు వాయిదా పర్వమే



న్యూఢిల్లీ : పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఎలాంటి చర్చలూ లేకుండానే వాయిదాలతో ముగుస్తున్నాయి. అదానీ ముడుపుల వ్యవహారం, మణిపూర్‌లో హింస, రాజ్యాంగ పరిరక్షణ తదితర అంశాలపై చర్చకు కాంగ్రెస్ తదితర ప్రతిపక్షాల సభ్యులు డిమాండ్ చేస్తుంటే అందుకు మోదీ సర్కార్ సిద్ధపడటం లేదు. దీంతో ఉభయ సభల్లోనూ వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈ నెల 25న పార్లమెంటు సమావేశాలు మొదలైనప్పటి నుంచీ నాలుగు రోజుల పాటు ఇదే తీరు కొనసాగింది. రాజ్యాంగంతో పాటు అదానీ లంచం, ముడుపుల వ్యవహారం, యూపీలోని సంభాల్ హింస, మణిపూర్ అల్లర్లపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. కేంద్రం మాత్రం అందుకు ససేమిరా అంటున్నది. దీంతో ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీంతో ఇటు లోక్‌సభ స్పీకర్, అటు రాజ్యసభ చైర్మెన్‌లు సభలను వాయిదా వేస్తున్న పరిస్థితులు పార్లమెంటు సమావేశాల్లో కనబడ్డాయి. ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలికి, సమావేశాలు సజావుగా సాగేందుకు కేంద్రం, ప్రతిపక్షాలు కలిసి చర్చించే అవకాశం ఉన్నదని విశ్వసనీయ సమాచారం. ముఖ్యంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ కోసం ప్రతిపక్షం పట్టుబడుతున్నది. ఒకవేళ దీనిపై ఇరు పక్షాలూ ఏకాభిప్రాయానికి వస్తే.. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగే అవకాశాలున్నాయని తెలుస్తోంది. బ్యాంకింగ్ చట్టాలు, రైల్వే చట్టం వంటి బిల్లులు, వాటిపై చర్చ, ఆమోదం తొలుత జరగాలని ఒకపక్క కేంద్రం ప్రతిపాదిస్తున్నదనీ, అయితే వాటి కంటే ముందు రాజ్యాంగంపై చర్చ జరగాలని కాంగ్రెస్ కోరుకుంటున్నదని సంబంధిత విశ్లేషకులు చెబుతున్నారు. సభ సజావుగా జరగాలని కేంద్రం కోరుకుంటే.. తమ డిమాండ్‌కు ప్రభుత్వం ఆమోదిస్తుందని ప్రతిపక్షాలు అంటున్నాయని తెలిపాయి. ఇందులో భాగంగా, ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ కె.సి వేణుగోపాల్, లోక్‌సభలో చీఫ్ విప్ కొడికున్నిల్ సురేశ్‌లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను ఆయన ఛాంబర్‌లో కలిసి, చర్చించినట్టు తెలిసింది. బిజెపి అధ్యక్షులు, రాజ్యసభ ఎంపి జెపి నడ్డా సైతం ఈ సమావేశంలో ఉన్నట్టు సమాచారం. రాజ్యసభ బిఎసి సమావేశంలో భాగంగా, రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ జరపాలన్న కాంగ్రెస్ డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోవటానికి నడ్డా సమ్మతి తెలిపినట్టు సమాచారం. ఉభయ సభల్లో ప్రతిపక్ష నాయకులైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు.. రాజ్యాంగంపై రెండు రోజుల చర్చ నిర్వహించాలని స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మెన్ జగ్‌దీప్ ధన్కర్‌కు లేఖ కూడా రాసిన సంగతి తెలిసిందే.

## ఏపీ శాక్స్ ప్రపంచ ఎయిడ్స్ దినం అవగాహనా కార్యక్రమం




విజయవాడ : ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఆదివారం విజయవాడలో అవగాహనా కార్యక్రమాల్ని ఏపీ శాక్స్ నిర్వహించారు. ఏపీ శాక్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. "టేక్ ది రైట్స్ పాత్" నినాదంతో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఏపీ శాక్స్ పీడీ డా.సిరి మాట్లాడుతూ. రాష్ట్రంలో దాదాపు 3 లక్షల 25 వేల మందికి హెచ్ఐవీ ఉన్నట్లు అంచనా వేశారని తెలిపారు. 2 లక్షల 75 వేల మంది మాత్రమే చికిత్స తీసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 20 వేల మంది యువతకు హెచ్ఐవీ వైరస్ ఉందని, కొత్త కేసులు యువతలోనే ఎక్కువగా ఉంటున్నాయని అన్నారు. 50 కి.మీ. కన్నా తక్కువ దూరంలో అందుబాటులో లింక్ ఏఆర్‌టీ కేంద్రాలు ఉన్నాయన్నారు. 2030 నాటికి హెచ్ఐవీని పూర్తిగా నిర్మూలించాలన్నది లక్ష్యమని చెప్పారు.

## ఎన్నికల నిర్వహణలో అనుమానాలపై 3న సమీక్ష

కాంగ్రెస్‌కు ఎన్నికల సంఘం ఆహ్వానం




న్యూఢిల్లీ : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించినంతవరకు పారదర్శకతను పాటించామని ఎన్నికల కమిషన్ శనివారం పునరుద్ఘాటించింది. ఈ విషయంలో కాంగ్రెస్ వ్యక్తం చేసిన చట్టబద్ధమైన ఆందోళనలన్నింటినీ సమీక్షించగలమని హామీ ఇచ్చింది. దీనికోసం డిసెంబరు 3న సమావేశానికి రావాల్సిందిగా ఆ పార్టీని ఆహ్వానించింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలకు సంబంధించి వెల్లడించిన డేటాలో తీవ్రమైన అసమానతలు వ్యక్తమయ్యాయని కాంగ్రెస్ శుక్రవారం పేర్కొంది. ఓటర్లను ఏకపక్షంగా తొలగించారని, తది ఓటర్ల జాబితాలో ప్రతి నియోజకవర్గంలో 10 వేల మందికి పైగా ఓటర్లను చేర్చారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పైగా పోలింగ్ రోజు సాయంత్రం 5గంటల నుండి ఎన్నికల కమిషన్ తది పోలింగ్ శాతం ప్రకటించిన రాత్రి 11.30గంటల మధ్య కాలంలో అసాధారణంగా ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఈ మేరకు కమిషన్‌కు పార్టీ అత్యవసర మెమోరాండాన్ని అందచేసింది. ఈ అంశాలపై మరింత వివరంగా చర్చించేందుకు తక్షణమే ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేయాలని కోరింది.

### ధన, అధికార దుర్వినియోగం : శరద్ పవార్

యావత్ ఎన్నికల యంత్రాంగాన్ని నియంత్రించడానికి అధికారాన్ని, ధనాన్ని దుర్వినియోగపరిచారని ఎన్‌సిపి చీఫ్ శరద్ పవార్ విమర్శించారు. ఇవిఎంల దుర్వినియోగంపై నిరసన వ్యక్తం చేస్తూ సీనియర్ సామాజిక కార్యకర్త డాక్టర్ బాబా అధవ్ మూడు రోజుల పాటు చేపట్టిన ఆందోళ నేపథ్యంలో పవార్ ఆయనను కలుసుకుని మాట్లాడారు. ఈ సందర్భంగా పవార్ మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ జరగనంత అక్రమాలు మహారాష్ట్ర పోలింగ్‌లో చోటుచేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవిఎంల్లో అవకతవకలు జరిగాయని ప్రతిపక్ష మహా వికాస్ అగాఢి (ఎంవిఎ) విమర్శించిన సంగతి విదితమే.

## గుజరాత్ స్థానిక కోర్టులలో 15.61 లక్షల పెండింగ్ కేసులు



గాంధీనగర్ : గుజరాత్‌లోని స్థానిక కోర్టులలో పెండింగ్ కేసులు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మొత్తం 15.61 లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్రం రాజ్యసభలో వెల్లడించింది. కేంద్రం తెలిపిన సమాచారం ప్రకారం.. ఈ ఏడాది నవంబర్ 15 నాటికి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులు 15,61,196గా ఉన్నాయి. ఇందులో 3,50,166 సివిల్ కేసులు, 12,11,030 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అలాగే, ఇదే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి అదనంగా 50,128 కేసులు ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయి. ఇదే ఏడాది జనవరి 1 నాటి వరకు చూసుకుంటే.. మొత్తం 15,89,468 పెండింగ్ కేసులు ఉంటే.. అందులో 3,72,162 సివిల్ కేసులు, 12,17,306 క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే, 2023తో పోలిస్తే.. 2024లో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గింది. రాజ్యసభలో మరొక ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రవ్యాప్తంగా ఫ్యామిలీ కోర్టులలో పెండింగ్ కేసులకు సంబంధించి న్యాయ మంత్రిత్వ శాఖ సమాధానాన్ని వెల్లడించింది. దీని ప్రకారం.. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి గుజరాత్‌లో 50 ఫ్యామిలీ కోర్టులు ఉన్నాయి. ఈ కోర్టులలో 2023లో 27,194గా ఉన్న కేసుల సంఖ్య ఈ ఏడాదిలో 44,037కు పెరగటం గమనార్హం. గతేడాది 30,084 కేసులు పరిష్కారం కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 50,128గా ఉన్నది. గుజరాత్‌లో గత నెల 21 నాటికి జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 535 న్యాయాధికారుల పోస్టులు ఖాళీ ఉన్నాయి.

# పట్టభద్రులారా...మీరు అవకాశమిస్తే...సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నాను



### స్వామి వివేకానంద, భగత్సింగ్ స్ఫూర్తితో, డా?బి ఆర్ అంబేద్కర్ , మహాత్మా జ్యోతిరావుపులే,సావిత్రిబాయిపులే ఆశయసాధనకై, నా ఈ ప్రయాణం.....

కరీంనగర్ బ్యూరో, జనం రిపోర్టర్, డిసెంబర్ 01: పట్టభద్రులంటే ఎవరికీ పట్టని ఓటర్లుగా, భద్రత లేని వ్యక్తులుగా తయారయ్యారు.కనీసం సాధారణ ఓటరుకు ఉన్న గౌరవం కూడా ఈ ప్రభుత్వాలు, పార్టీలు పట్టభద్రులకు ఇవ్వడం లేదు. దీనికి కారణం పట్టభద్రుల తరపున ప్రశ్నించే గొంతు పటిష్టమైంది కాకపోవడం.



పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వాళ్ళు ఎమ్ ల్ సి గా ఉండకపోవడమే కారణమని ఆల్ఫోర్స్ కళాశాలల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ పట్టణంలోని స్థానికఅ ఎస్ ఆర్ ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం లో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...పట్టభద్రుల ఎన్నికల పేరిట అభ్యర్థులు కనీస ఎజెండాను కూడా ప్రకటించకపోవడం దురదృష్టకరం. పట్టభద్రుల ఓట్లను అడిగే చాలమంది అభ్యర్థులకు పట్టభద్రులను తయారు చేసిన అనుభవం, వారికి ఉపాధి కల్పించే ముందుచూపు లేకపోవడం మనదౌర్భాగ్యం.

విద్యా సంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయి

అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశాను.ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాను. వారి బాధలు విన్నాను. వారి సమస్యలు అర్థం చేసుకునాన్నను. వారికి అండగా నిలిచాను. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశాను.కానీ ఇది సరిపోదు. నావరకు చేరుకోలేని వారు, నేను ఒక విద్యా సంస్థల యజమానిగా చేయలేని అనేక పరిష్కారాలు రాజకీయం ద్వారానే పరిష్కరించబడతాయి.ఈ సమస్యలకు సాధ్యమయ్యే మార్గమే పట్టభద్రుల ఎమ్మెల్సీ ప్రతినిధిగా శాసనమండలిలో అడుగుపెట్టి పట్టభద్రుల గొంతుకను వినిపించాలని నిర్ణయించుకున్నాను. అందుకే కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ యొక్క ఆశీర్వాదంతో పోటీ చేస్తున్నాను.

మీరే నా బలం.. మీరే నా బలగం

మీరే నాధైర్యం.... నన్ను కన్న ఈ కరీంనగర్ నేల తల్లి సాక్షిగా చెప్పుతున్నాను.మీ కోసమే ఇక నా జీవితం.నేను గత 3 నెలల నుండి ఎమ్మెల్సీ సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగింది. ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగింది. వాళ్ళు అనేక సమస్యలు నా దృష్టికి తీసుకురావడం జరిగింది. సమస్యలను మాత్రమే చెప్పడం కాదు గత పాలకులు చేసిన మోసాలను కూడా చెప్పడం జరిగింది. ఫలితంగా తాము ఎదురుకుంటున్న కష్టాలని వివరించారు. సమస్యలను చెప్పడమే కాకుండా మీతో మేము ఉన్నామంటూ "విఎన్ ఆర్ టీమ్" ద్వారా లక్షాలాది మంది పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకొని సంపూర్ణమైన మద్దతూ తెలజేయడం జరిగింది. ఇది మనం సాధించిన తొలివిజయం. అత్యధిక ఎన్రోల్మెంట్లో కరీంనగర్ను అగ్రస్థానంలో నిలిపిన పట్టభద్రులందరికి నా అభినందనలు.విఎన్ ఆర్ టీమ్ ద్వారా మొదటి దశలో దాదాపు 2,00,000 పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించడం జరిగింది. దీనికి సహకరించిన ప్రతిఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెల్పుతున్నాను. మీపై నమ్మకంతోనే నేను ఎమ్మెల్సీ గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నాను. ఎందుకంటే గత 34 సంఎల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను.తెలంగాణ విద్యారంగ చరిత్రలో కరీంనగర్కు ఒక పత్యేక గుర్తింపు వచ్చే విధంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలలో భోధన ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. విద్యా అంటే ఒక మార్కులే కాదు పిల్లలకు చక్కని క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పాటు క్రీడల్లో కూడా అగ్రస్థానంలో రాణించేటట్లు చేసినటువంటి అనుభవం నాకు ఉన్నది. ఈ అనుభవంతోటే రాబోయే రోజుల్లో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించగలనని విశ్వాసం ఉన్నది.ఈ రోజు అల్ఫోర్స్ విద్యాసంస్థలో చదివిన విద్యార్థులు వివిధ దేశాలల్లో, రాష్ట్రాలలో ఉన్నత హెరీదాలలో స్థిరపడడం ఒక విద్యాసంస్థల యజమానిగా చాల గర్వంకారణం.

పర్యటనలో ఎన్నో సమస్యలు. అభ్యర్థనలు విన్నాను, చూశాను.. ముఖ్యంగా కొన్ని మీ ముందు తీసుకొస్తున్నాను ముఖ్యంగా గత 10 సం?రాలలో నిరుద్యోగ సమస్య పెరిగింది. ఉత్తర తెలంగాణలో ఉన్న శాతావాహన మరియు తెలంగాణ యూనివర్సిటీలను ఉస్మానియా యూనివర్సిటికి దీటుగా అభివృద్ధి చేయడంలో కృషిచేస్తాను. ప్రైవేట్ విద్యాసంస్థలలో పనిచేస్తున్నా వారందరికి హెల్త్ కార్డు సదుపాయం కల్పించడంలో పూర్తిగా సహకారం అందిస్తాను.

యూనివర్సిటిలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయలేకపోవడం

ఆదిలాబాద్లో ప్రత్యేక యూనివర్సిటి లేని కారణంగా విద్యార్థులు, విద్యాసంస్థలు అనేక సమస్యలు ఎదురుకుంటూన్నారు. యూనివర్సిటి ఏర్పాటు కృషిచేస్తాను. జె ఎన్ టి యు కొండగట్టు కు యూనివర్సిటి హెరీదా కల్పించడంలో కృషిచేస్తాను. రెసిడెన్షియల్, గురుకుల మరియు మోడల్ స్కూల్ అధ్యాపకులకు 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపుకోసం కృషిచేస్తాను...ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 4డిఎ లు ఇప్పించెందుకు కృషిచేస్తాను. 317 జి.0 ద్వారా ఉద్యోగులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వారావారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలి చేయించెందుకు కృషి చేస్తాను.

ఫీజు రియింబర్స్మెంట్ సకాలంలో విడుదల కొరకు నావంతు కృషిచేస్తాను.

పోటి పరీక్షలకు సిద్దమౌతున్న నిరుద్యోగ యువత కోసం ఉచిత యాప్ను ప్రవేశపెట్టడం జరిగింది. ఎలైబ్రరీలకు సొంతభవనాలు మరియు వాటి డిజిటలైజేషన్ ఏర్పాటుకు కృషిచేస్తాను. లైబ్రరీలలో చదువుకుంటున్న నిరుద్యోగ యువతకు భోజన వసతితో పాటు మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తాము. నిరుద్యోగ యువతకు 24గంఎలు లైబ్రరీ అందుబాటులో ఉంచుతూఅందుకోసం ముగ్గురు గ్రంథాలయ నిర్వహకులను నియమించడం కోసం కృషిచేస్తాను...కస్తూరిబా గాంధీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం కోసం కృషిచేస్తాను. 2వ తేది నుండి కరీంనగర్లో ఉచిత టెట్ కోచింగ్ ఇప్పించడం జరుగుతుంది. రెసిడెన్షియల్ పాఠాశాలలో వార్డెన్ల నియమాకం కోసం కృషిచేస్తాను. గెస్ట్ , కాంట్రాక్టు , పార్ట్ టైం హెచ్ బిటి (అవర్లీబేసుడు) కాకుండా ఒక నిర్దిష్టమైన వేతనాన్ని అమలు చేయుట కొరకు కృషిచేస్తాను.

ప్రతి సంIIరం ఇంటర్వ్యూ పద్ధతిని నిలిపివేయాలి.

ఎస్ జి టి , ప్రైవేట్ టీచర్స్ , టీచర్ ఎమ్మెల్సీ ఓటుకు అర్హత కల్పించాలి.

హైస్కూల్లో భోదిస్తున్న హిందీ పండిట్లను పీజీటీ గా గుర్తించాలి.

అర్హత ఉన్న 11వ,12వ భోదిస్తున్నా అందరికి గెజిటెడ్ హెరీదా కల్పించాలి.

8 టూ 5 టైమ్ ఉన్న గురుకుల పాఠశాల టైమింగ్ ని 9 %శీ% 5 కి మార్చాలి.. ఎలాంటి స్వార్థం లేకుండా 35సం?రాల నుండి ఎంతో మందికి అనేక వ్యవస్థలకు, సంస్థలకు వివిధ రూపాలలో సహాయ సహకార అందించాను. ఎమూడు దశాబ్దాలుగా మీలో ఒక్కడిగా ఉన్నాను. ఇంకో మూడు దశాబ్దాలు కూడా రాజకీయాలకు అతీతంగా మీ కష్టాసుఖాలలో తోడుఉండేవాడిని నేనే అంటూ నరేందర్ రెడ్డి పట్టభద్రులకు హామీ ఇచ్చారు.



# సరోగసీ విషవలయం



సరోగసీ ఒక వ్యాపారంగా విస్తరిస్తోందన్నది బహిరంగ రహస్యమే. ఆధునిక జీవనశైలిలో అనేక మార్పులు రావడం, ఒత్తిళ్లు పెరగడంతో ఆ ప్రభావం యువతను అనేక విధాలుగా వేధిస్తోంది. సంపాదనలో భార్యాభర్తలు ఇద్దరూ నిమగ్నం కావడంతో అప్పుడే సంతానం అక్కరలేదని సరిపెట్టుకొంటున్నారు. కొన్నేళ్ల తరువాత సంతానం పొందాలనుకొనే ఆకాంక్ష కలిగినా సంతాన సాఫల్యం కలగని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దాంతో సంతాన రహితులైన స్వదేశీయులే కాదు విదేశాల్లో ఉన్న ప్రవాస భారతీయులు కూడా కొన్ని లక్షల రూపాయల పెట్టుబడితో ప్రత్యామ్నాయంగా అద్దె గర్భాలను కుదుర్చుకుని సంతానం పొందడానికి తాపత్రయపడడం పరిపాటి అయింది. అయితే ఇది ఫక్కా వాణిజ్యంగా రూపాంతరం చెందుతోంది. ఎన్ని నిబంధనలున్నా దీనిని నియంత్రించడం కష్టసాధ్యమవుతోంది. ఈ చాటుమాటు వ్యవహారాలు, విషాద సంఘటనలు దేశంలో అక్కడక్కడ జరుగుతున్నా అంతగా బయటపడడం లేదు. రెండు రోజుల క్రితం తెలంగాణలోని రాయదుర్గంలో సరోగసీ గర్భధారిణి నిర్బంధానికి గురై, లైంగిక వేధింపులు భరించలేక తొమ్మిదో అంతస్థు నుంచి దూకి బలవన్మరణానికి బలైపోవడం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. సరోగసీ తెలంగాణలో చాపకింద నీరులా సాగుతోందనడానికి ఈ విషాద సంఘటన సాక్షమవుతోంది. సరోగసీలో నిబంధనల ప్రకారం సమీప బంధువుల నుంచి మాత్రమే అద్దెగర్భం ప్రక్రియలో సంతానాన్ని పొందవలసి ఉంటుంది. కానీ నిబంధనలు ఏవీ పాటించకుండా నిరుపేద మహిళలకు కొంత నగదు ముట్టజెప్పి పిల్లలను ప్రసవింప చేసుకోగలుగుతున్నారు. కొన్ని సాఫల్య కేంద్రాలు, ప్రైవేట్ ఆస్పత్రులు ఈ అద్దెగర్భాల ప్రక్రియను భారీ వాణిజ్య రాకెట్‌గా సాగిస్తున్నాయి. సరోగసీ ద్వారా సంతానం పొందాలనుకుంటే కొన్ని నిబంధనలు చట్టంలో రూపొందించారు. దంపతులకు పెళ్లయి ఐదేళ్లు నిండాలి. వీరికి గతంలో పిల్లలు కానీ, దత్తత తీసుకున్న సంతానం కానీ ఉండకూడదు. భర్తకు 26 55, భార్యకు 25 50 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. దంపతుల్లో ఒకరికి సంతాన వైఫల్యం సమస్య ఉన్నట్టు జిల్లా మెడికల్ బోర్డు ధ్రువపత్రం అవసరం. జన్మించిన బిడ్డ సంరక్షణ హక్కులకు మేజిస్ట్రేట్ అనుమతి తీసుకోవాలి. గర్భాన్ని అద్దెకిచ్చే మహిళ వివాహితురాలై ఉండడమే కాదు, ఒక బిడ్డకు జన్మనిచ్చి ఉండాలి. ఒకసారి మాత్రమే అద్దెగర్భం పొందే అవకాశం ఉంటుంది. అదీ సమీప బంధువులకు మాత్రమే ఇవ్వాలి. ప్రసవానంతరం ఆ మహిళకు 16 నెలల బీమా సౌకర్యం కల్పించాలి. ఇన్ని నిబంధనలు ఉన్నా ఇవేవీ పట్టించుకోకుండా దళారీ వ్యవస్థ ద్వారా అద్దె గర్భాలను కుదుర్చుకుంటున్నారు. ఒకప్పుడు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలుగా సాగిన సరోగసీ వ్యవహారం రానురాను తెలంగాణ గ్రామీణ ప్రాంతాలకు కూడా ప్రాకింది. ఐదేళ్ల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో సరోగసీ దందా వెలుగు చూసింది. పేద గిరిజన మహిళలకు లక్షల రూపాయలు ఆశ చూపి వారిని పావులుగా వాడుకున్నారు. భువనగిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో సరోగసీ కోసం సుమారు 100 మంది మహిళలను గుట్టుగా ఉంచగా, ఓ మహిళ బయటపడడంతో ఆ వ్యవహారమంతా వెలుగులోకి వచ్చింది. చిన్న వయసులో వివాహాలు జరిగి పిల్లలు పుట్టిన యువతులను సరోగసీకి ఎంపిక చేసుకుంటున్నారు. వారికి తొలుత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత సరోగసీకి బలవంతంగా ఒప్పిస్తున్నారు. అయితే ఇది వికటించి కొందరు మహిళలు అనారోగ్యానికి గురైన సంఘటనలు కూడా ఉన్నాయి. బలవంతంగా వివాహితలను ఈ రొంపిలోకి లాగినట్టు కొన్ని కేసులు కూడా పోలీస్ స్టేషన్లలో నమోదయ్యాయి. థాయ్‌లాండ్, నేపాల్, మెక్సికో, కంబోడియాలతోపాటు భారత దేశం కూడా సరోగసీని నిషేధించిన తరువాత ఉక్రెయిన్, జార్జియా, లావోస్, మలేసియా, అర్జెంటీనా, కొలంబియా, నైజీరియా, కెన్యా, దక్షిణాఫ్రికా వంటి దేశాలకు సరోగసీ మార్కెట్ విస్తరించింది. భారత దేశంలో 2010లో సరోగసీ నియంత్రణ ముసాయిదా బిల్లు తయారైంది. 2019 లో సరోగసీ నిషేధ చట్టాన్ని లోక్‌సభ ఆమోదించింది. 2021లో సరోగసీ (నియంత్రణ) చట్టం ఆమోదం పొందింది. అంతవరకు భారతదేశం ప్రముఖ సరోగసీ గమ్యస్థానంగా ఉండేది. అనైతిక విధానాలు సాగేవి. అద్దె తల్లుల ఒప్పందాలు తక్కువ ఖర్చుతో సులువుగా జరిగేవి. విదేశాల్లో ఉండే సంతాన యోగం లేని వారు భారత దేశానికి వచ్చి అద్దె తల్లుల ద్వారా సంతానాన్ని సులువుగా పొందగలిగే వారు. 2009లో గుజరాత్‌లో 45 మంది సరోగసీ తల్లులను అధ్యయనం చేయగా, సంతానం పొందాలనుకున్న తల్లిదండ్రుల్లో 41% మంది విదేశాల నుంచి వచ్చారని తేలింది. అద్దె తల్లులు కావాలనుకునే మహిళలు తాము తీసుకునే రిస్కుకు తగినట్టు పారితోషికం చెల్లించాలన్న డిమాండ్ ఆయా కుటుంబాల నుంచి ఎక్కువగా తెరపైకి వచ్చింది. ఈ విషయంలో స్వదేశీయులు కన్నా విదేశాల నుంచి వచ్చిన తల్లిదండ్రులే ఎక్కువగా చెల్లిస్తున్నారు.ప్రస్తుతం భారత ప్రభుత్వం పరోపకార సరోగసీని మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతిస్తుంది. ఇందులో వాణిజ్యపరంగా ఆర్థిక లావాదేవీలు వంటివి ఉండకూడదు. ఇది చట్టబద్ధంగా వివాహం చేసుకున్న సంతానం లేని దంపతులకు మాత్రమే పరిమితం చేయబడింది. కానీ ఇప్పుడు కేవలం ధనార్జనే ధ్యేయంగా అమాయకులైన యువతులను పావులుగా దళారులు వాడుకుంటున్నారు. అందుకనే ఈ సరోగసీ రాకెట్‌లో ఇరుక్కున్న మహిళలకు స్వేచ్ఛలేక, ఆరోగ్య భద్రత లేక వారి భవిష్యత్ విషాద గాథలుగా మిగిలిపోతున్నాయి.

# ఢిల్లీలో ఒంటరిగానే పోటీ చేస్తాం



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు. ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు ఉండదని అన్నారు. శనివారం తనపై జరిగిన లిక్విడ్ దాడిపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. తాను ఢిల్లీ శాంతిభద్రతల సమస్యను లేవనెత్తాను, కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించానని అన్నారు. కానీ, దానికి బదులు పాదయాత్రలో తనపైనే దాడి జరిగిందని అన్నారు. ఓ వ్యక్తి తనపై లిక్విడ్ విసిరారని, అయితే ప్రమాదకరం కాదని అన్నారు. ఒకవేళ హానికరమైతే పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తాము ప్రజాసమస్యలను లేవనెత్తామని అన్నారు. గ్యాంగ్‌స్టర్లను అదుపులోకి తీసుకోవాలని, తమని ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రశ్నించారు. నిన్న మన ఎమ్మెల్యే ఒకరు అరెస్టయ్యారని, ఆ ఎమ్మెల్యేను కూడా గ్యాంగ్‌స్టర్లు వేధించారని అన్నారు. కపిల్ సంగ్వాన్ నుండి తనకు కాల్స్ వస్తున్నాయని ఢిల్లీ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారని అన్నారు.

# మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి



ముంబయి : మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలని శివసేన (ఉద్ధవ్ థాకరే వర్గం) ఎంపి సంజయ్ రౌత్ ఆదివారం డిమాండ్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడి వారంరోజులు గడస్తున్నా.. ముఖ్యమంత్రి పదవిపై ప్రతిష్టంభన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రపతి పాలనను ప్రతిపాదించాలని గవర్నర్ భగత్ సింగ్ కొష్యారీకి సూచించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎన్నికలు ఎలా జరిగాయో, ఇవిఎంలను ఎలా అడ్డుకున్నది ప్రజలకు తెలుసునని అన్నారు. ఇవిఎంలపై జాతీయ ఉద్యమాన్ని చేపడతామని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధమని మండిపడ్డారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ కారణంగానే షిండే ప్రభుత్వం అధికారంలో కొనసాగిందని అన్నారు. మహారాష్ట్రలో ఆపద్ధర్మ ప్రభుత్వం కూడా రాజ్యాంగానికి విరుద్ధమని ధ్వజమెత్తారు. బిజెపికి మెజారిటీ ఉన్నా.. ప్రభుత్వం ఏర్పాటుకు కోసం ఇప్పటివరకు గవర్నర్‌తో సమావేశం కాలేదని అన్నారు. 5వ తేదీన ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుందని ప్రకటించారు కానీ ముఖ్యమంత్రి పేరు ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నించారు.

# ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్




వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన సన్నిహితుడు కాష్ పటేల్ (కశ్యప్ పటేల్)ను ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) డైరెక్టర్‌గా శనివారం ఎంపిక చేశారు. తన యంత్రాంగంలో పలువురు భారత సంతతికి చెందిన వ్యక్తులకు కీలక పదవులను కేటాయిస్తున్న సంగతి తెలిసిందే. "ఎఫ్‌బిఐ తదుపరి డైరెక్టర్‌గా కాష్ (కశ్యప్) పటేల్‌ను ఎంపిక చేసినందుకు నేను గర్విస్తున్నాను. గొప్ప న్యాయవాది, పరిశోధకులు, అమెరికా మొదటి పోరాట యోధుడు. అమెరికా ప్రజల కోసం తన వృత్తిని అంకితం చేశారు" అని ట్రంప్ సొంత సోషల్‌మీడియా 'ట్రూత్'లో పోస్ట్ చేశారు. గతంలో ట్రంప్ ప్రభుత్వంలో అమెరికా తాత్కాలిక రక్షణ కార్యదర్శి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేశారు. నేషనల్ ఇంటెలిజెన్స్ డిప్యూటీ డైరెక్టర్, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఉగ్రవాదం) సీనియర్ డైరెక్టర్‌గా పనిచేశారు. న్యూయార్క్‌లో జన్మించిన కశ్యప్‌కు గుజరాత్ మూలాలున్నాయి. ఆయనతల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాకు చెందినవారు. తల్లి టాంజానియా, తండ్రి ఉగాండాకు చెందినవారు. 1970లో కెనడా నుండి అమెరికాకు వలస వచ్చారు. న్యూయార్క్‌లో జన్మించిన కశ్యప్ యూనివర్శిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. మియామీ కోర్టులో పబ్లిక్ డిఫెండర్‌గా పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు.

## తీరాన్ని తాకిన 'ఫెంగల్' తుపాన్.. ఏపీకి భారీ వర్ష సూచన



విశాఖ : నైరుతి బంగాళాఖాతంలోని 'ఫెంగల్'తుపాన్ పూర్తిగా తీరం దాటింది. శనివారం రాత్రి 10:30 నుంచి 11:30 మధ్య పుదుచ్చేరి సమీపంలో తీరం దాటినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. 'ఫెంగల్'తుపాన్ పశ్చిమ-నైరుతి దిశగా నెమ్మదిగా కదులుతూ క్రమంగా బలహీన పడనుందని పేర్కొన్నారు. ఈ ప్రభావంతో నేడు దక్షిణ కోస్తా, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఇవాళ, రేపు నెల్లూరు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్సార్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే ప్రమాదముందని హెచ్చరించారు. రేపటి వరకు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ు

# ఏపీ వక్ఫ్ బోర్డు రద్దు

అమరావతి : ఏపీ వక్ఫ్ బోర్డు విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గత వైసీపీ ప్రభుత్వం నియమించిన వక్ఫ్ బోర్డును రద్దు చేసింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో జారీ కాబడిన మైనారిటీ సంక్షేమ శాఖ వక్ఫ్ బోర్డు జీవో -47 ను ఉపసంహరిస్తూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో కొత్త వక్ఫ్ బోర్డు నియమించి. రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తులను కాపాడేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందే అమెరికాకు తిరిగి వచ్చేయండి

## భారతీయ విద్యార్థులకు వర్సిటీల సూచన



న్యూయార్క్: అమెరికా 47వ అధ్యక్షుడిగా జనవరి 20న డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే.. శీతాకాల సెలవులకు స్వదేశాలకు వెళ్లిన అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాకు తిరిగి వచ్చేయాలని పలు యూనివర్సిటీలు సూచించాయి. ప్రవేశాల నిషిద్ధం, విమానాశ్రయాల్లో నిబంధనలు కఠినతరం అయ్యే అవకాశాలుంటాయి కాబట్టి జనవరి 20కి ముందే తిరిగి వచ్చేయాలని భారతీయ విద్యార్థులను పలు వర్సిటీలు హెచ్చరించాయి. వలసదారులను అమెరికా చరిత్రలోనే ఎన్నడూ లేనంత అత్యధికంగా వెనక్కి పంపిస్తానని ట్రంప్ ఎన్నికల ప్రచారంలో పదేపదే చెప్పడాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సూచన జారీచేశాయి. చెల్లుబాటయ్యే వీసా, ఇతర ప్రయాణ పత్రాలు సక్రమంగా ఉన్న భారతీయ విద్యార్థులకు వచ్చే నష్టమేమీ లేకున్నా.. అవకాశం తీసుకోవద్దని హెచ్చరించాయి. అమెరికా వర్సిటీల్లో చదువున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత విద్యార్థులే అధికం కావడం గమనార్హం. 2023-24 కాలంలో భారత విద్యార్థులు చైనాను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికా వర్సిటీల్లో 3.3 లక్షల భారతీయ విద్యార్థులు ఉండగా.. చైనా విద్యార్థులు 2.7 లక్షల మంది ఉన్నారు. సాధారణంగా అయితే నూతన సంవత్సర వేడుకల తర్వాత వారం రోజులకు తరగతులు ప్రారంభమవుతాయని, ట్రంప్ వైఖరిని దృష్టిలో పెట్టుకొని ఈసారి జనవరి 2 నుంచే తరగతులు మొదలుపెడుతున్నారని ఒక విద్యార్థి తెలిపారు. జనవరి మొదటి వారాంతం తర్వాత రావడం రిస్క్ అవుతుందని ప్రొఫెసర్లు చెప్పినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా అమెరికాకు తిరిగి వెళ్లాలని తమపై ఒత్తిడి ఉందని తెలిపారు. అమెరికాకు ఎప్పుడు తిరిగి రావాలనే విషయంలో సందేహాలను తీర్చడానికి యేల్ యూనివర్సిటీ అయితే విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. అమెరికాకు వెళ్లడానికి జనవరి 10న రిటర్న్ టికెట్‌ను బుక్ చేసుకున్నానని, అయితే మసాచుసెట్స్ యూనివర్సిటీ సూచన మేరకు రూ.35 వేలు అదనంగా పెట్టి.. తిరిగివెళ్లే తేదీని ముందుకు జరిపానని ఎస్.సర్సన్ అనే విద్యార్థి తెలిపారు. నిబంధనలు కఠినతరం కావచ్చని, నిశిత పరిశీలన, తనిఖీలు ముమ్మరం కావచ్చని తమ ప్రొఫెసర్లు చెప్పారని వెల్లడించారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని, అనవసరంగా సమస్యలు కొనితెచ్చుకొనే బదులు.. ముందుగా అమెరికాకు తిరిగి రావడమే ఉత్తమమని వెస్లెయాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు అన్నారు.

# మౌనం ప్రమాదకరం!



ఎవరు చికాకు పడినా, ఎంతగా అయిష్టత ప్రదర్శించినా ఈవీఎంలపై సందేహాలు తలెత్తుతూనే ఉన్నాయి. అడుగుతున్న వారిని తప్పుబట్టి, వారిపై ఆరోపణలు చేసి చేతులు దులుపుకుంటే ఇది సమసిపోదు. ఎందుకంటే సమస్య ఒకటే కావొచ్చుగానీ... దాని సారాంశం, స్వభావం మారుతున్నాయి. మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) ఎస్‌వై ఖురేషీ వ్యాఖ్యలతో ఈవీఎంలపై మరోసారి నీలినీడలు కమ్ముకున్నాయి. నాయకులు ఈ సమస్య లేవనెత్తితే ఓటమి నెపం ఈవీఎంలపై నెడుతున్నారని ఆరోపించవచ్చు. కానీ సీఈసీ బాధ్యతలు నిర్వర్తించిన ఖురేషీ వంటివారు సందేహ పడటాన్ని ఏమనుకోవాలి? చిత్రమేమంటే ఎన్నికల సంఘం (ఈసీ) ఈ సంశయాల విషయంలో మూగనోము పాటిస్తున్నది. ఇందువల్ల తన తటస్థ పాత్రకు తూట్లు పడుతున్నదని, అందరూ తనను వేలెత్తిచూపే రోజొకటి వస్తుందని ఈసీ పెద్దలకు తెలిసినట్టు లేదు. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఈవీఎంల అవకతవకలు మాత్రమే కాదు...ఈసీ చేతగానితనం కూడా బయటపడుతోంది. ఈనెల 13-20 మధ్య రెండు దశల్లో జార?ండ్‌లోనూ, 20న ఒకేసారి మహారాష్ట్రలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మహారాష్ట్రలో ఎన్డీయే, జార?ండ్‌లో ఇండియా కూటమి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. కానీ మహారాష్ట్రలో ఎన్నికలు జరిగిన రోజున పోలింగ్ శాతంపై ఈసీ విడుదల చేసిన ప్రకటనలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిశాక మొత్తం 58.2 శాతం (6,30,85,732) మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారని ప్రకటన వెలువడింది. అదే రోజు రాత్రికల్లా దీన్ని సవరించి 65.02 శాతమని తెలిపారు. ఆ తర్వాత కౌంటింగ్‌కు ముందు అది కాస్తా 66.05 శాతానికి పెరిగింది. మొత్తంగా చూస్తే ఓటింగ్‌లో 7.83 శాతం పెరుగుదల కనబడింది. దీన్ని ఓటర్ల సంఖ్యలో చూస్తే ఈ పెరుగుదల స్థూలంగా 76 లక్షల మేర ఉన్నట్టు లెక్క. జార?ండ్‌ది మరో కథ. అక్కడ తొలి దశ పోలింగ్‌కూ మలి దశ పోలింగ్‌కూ మధ్య 1.79 శాతం పెరుగుదల కనబడింది. రెండో దశలో ఈ పెరుగుదల 0.86 శాతం మాత్రమే. మహారాష్ట్రలో చూపించిన పెరుగుదల శాతానికీ, జార?ండ్ పెరుగుదల శాతానికీ ఎక్కడైనా పొంతన వుందా? ఓటర్ల సంఖ్య చూస్తే జార?ండ్ తొలి దశలో 2,22.114మంది పెరగ్గా, రెండో దశలో ఆసంఖ్య 1,06,560. మహారాష్ట్ర పెరుగుదలతో దీనికెక్కడైనా పోలికుందా? ఓటింగ్ పూర్తయ్యాక ప్రక టించే అంకెలకూ, చివరిగా ప్రకటించే అంకెలకూ మధ్య వ్యత్యాసం ఉండటం సర్వసాధారణం. కానీ ఇదెప్పుడూ ఒక శాతం మించలేదని మేధావులు చెబుతున్నారు. దీనికి ఈసీ సంజాయిషీ మౌనమే! ఇప్పుడున్న విధానంలో పోలింగ్ కేంద్రాల్లో ఎప్పటికప్పుడు పోలైన ఓట్ల సంఖ్య ఎంతో తెలిపే డేటా తయారవుతుంటుంది. అలాంటపుడు కొన్ని గంటలకూ, కొన్ని రోజులకూ ఇది చకచకా ఎలా మారి పోతున్నది? అందులోని మర్మమేమిటో చెప్పాద్దా? మొన్న మే నెల 13న ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో సైతం ఇదే తంతు కొనసాగింది. ఆరోజు రాత్రి 8 గంటలకు 68.12 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల సంఘం ప్రకటించింది. రాత్రి 11.45కి దీన్ని సవరించి మొత్తం 76.50 శాతమని తెలిపింది. మరో నాలుగు రోజులకల్లా తుది పోలింగ్ శాతం 80.66 అని గొంతు సవరించుకుంది. అంటే మొదట చెప్పిన శాతానికీ, మరో నాలుగు రోజుల తర్వాత ప్రకటించిన శాతానికి మధ్య 12.5 శాతం ఎక్కువన్నమాట!

# నేడు అజ్మీర్ షరీఫ్.. రేపు..?



మొన్నటిదాకా అయోధ్య, బాబ్రీ మసీదు, రామమందిరం! ఆ వివాదం ముగిసిందో లేదో వారణాసి, జ్ఞానవాపి మసీదు, విశ్వేశ్వరాలయం!! తాజాగా ఆ జాబితాలో రాజస్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ చేరింది. అసలీ దేశంలో ఇవి తప్ప ఇంతకు మించిన సమస్యలే లేవా? అంతులేని అసమానతలు, అదుపులేని ధరలు, అంతకుమించిన ఆకలి, నిరుద్యోగంతో ప్రజాజీవితం అంతకంతకూ అగాథంలోకి జారుతుంటే, ఇవేవీ కనీస చర్చకు నోచుకోకపోవడం వైచిత్రి! మన ప్రయాణం ఏవైపునకు సాగుతుందో తెలుసుకోడానికి ఇంతకంటే ఉదాహరణలేం కావాలి? పాలకులు మనుషుల్ని మతాలుగా చీల్చేస్తున్నారు. 2024 ఎన్నికల ముందు జ్ఞనవాపి వివాదం తెరమీదికి వచ్చింది. త్వరలో మరి కొన్ని రాష్టాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అజ్మీర్ షరీఫ్ దర్గా శివాలయం అన్న అర్జీ దాఖలైంది. రాజస్థాన్ కోర్టు ఆ పిటిషన్ విచారించడానికి అంగీకరించింది. దర్గా కమిటీకి, భారతీయ పురాతత్వశాఖకు, మైనారిటీశాఖకు సైతం నోటీసు లు జారీ చేసింది. సర్వే చేయించడానికి సిద్ధపడింది. ప్రజల భావోద్వేగాలతో చెలగాట మాడటం, వారి నెత్తుటి ధారలతో పీఠాలకు బాటలు వేసుకోవడం ఈ పాలకులకు కొత్తేమీకాదు గానీ, ఈ ఉన్మత్త రాజకీయాల పట్ల ప్రజల ఉదాసీనతే అవాంఛనీయం. న్యాయస్థానాలు కూడా ఇది గుర్తించక పోవడం ఆందోళనాకరం. అందుకే కండ్లకు కాషాయం పులిమి మరీ సామరస్యాన్ని కూల్చేస్తున్నారు. అజ్మీర్ షరీఫ్ ఖాజా మొయినుద్దీన్ చిష్టీ దర్గా కింద దేవాలయం ఉందని మధ్యాహ్నం అర్జీ దాఖలు చేస్తే వెంటనే కోర్టు దాన్ని విచారణకు స్వీకరిస్తుంది. పురాతతత్వ శాఖ సర్వే ప్రారంభిస్తుంది. కానీ, ముస్లింలపై దాడులు, మూక హత్యలు గత పదేండ్ల నుంచి కొనసాగుతూనే ఉన్నాయి. వీటి పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇది సంఘ్ పరివార్ ఎజెండా అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అజ్మీర్ దర్గా కింద శివాలయం ఉందన్న వాదన మూడేండ్ల నుంచి కొనసాగుతూనే ఉంది. ప్రకటనల మీద ప్రకటనలు జారీ చేస్తూనే ఉన్నారు. అజ్మీర్ షరీఫ్ దర్గా దాదాపు 400 ఏండ్ల నుంచి ఉంది. అన్ని మతాలవారు ఈ దర్గా సందర్శిస్తారు. ఒక రకంగా దర్గాలు భిన్నత్వంలో ఏకత్వానికి తార్కాణం. ఈ దర్గాను "సంకట్ మోచన్ మహాదేవ్" దేవాలయంగా ప్రకటించాలని హిందూ సేనకు చెందిన విష్ణు గుప్తా పిటిషన్ దాఖలు చేశారు. సదరు విష్ణు గుప్తాకు దర్గా కింది హరిహర దేవాలయం ఉన్నట్టు కల వచ్చిందట. ఆ కల ఆధారంగా ఆయన పిటిషన్ దాఖలు చేశారు. విజ్ఞత గల కోర్టు దాన్ని విచారించ డానికి అంగీకరించడం విషాదం. ఇందులో విష్ణు గుప్తా మత రాజకీయ చదరంగంలో చిన్నపావు కావొచ్చు. దీని వెనక పెద్ద ప్రణాళిక ఉందనడం మాత్రం సత్యం. ఈ దర్గాకు సంబంధించిన రిజిస్ట్రేషన్లన్నింటీ రద్దు చేయాలని కూడా అభ్యర్థించారు. ఈ దర్గా పర్యవేక్షణ ప్రధాన ద్వారం హిందూ వాస్తుశాస్త్రానికి అనుగుణంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. సంభాల్లో ఇటీవలే మత కలహాలు జరిగాయి. అక్కడ కూడా వివాదం మసీదు కింద మందిరం ఉందనేదే. అయితే, ఇలాంటి పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోగలిగిన కోర్టులు, 1991 ప్రార్థనా స్థలాల చట్టాన్ని మాత్రం విస్మరించడం విడ్డూరం! 1947 ఆగస్టు 15నాటికి దేశంలోని దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర ప్రార్థనా స్థలాలన్నీ ఎలా ఉన్నాయో అలాగే ఉంచాలి తప్ప వాటిలో ఎలాంటి మార్పులకు, వివాదాలకు చోటివ్వరాదని నిర్దేశిస్తుందీ చట్టం. ఇప్పుడు అలాంటి వాటి గురించే వివాదాలు లేవనెత్తుతూ పిటిషన్లు దాఖలు చేస్తే వాటిని విచారణకు స్వీకరించడం ఆ చట్టాన్ని ఉల్లంఘించడమేనని జడ్జీలకు ఎందుకు తట్టదో అంతుపట్టదు. 1991 నాటి చట్టాన్ని ఉల్లంఘిస్తే మూడేండ్లు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం చట్టంలోనే ఉంది. అర్జీలు పెటుకున్నవారికి, వాటిని విచారించిన జడ్జీలకు ఈ చట్టం కింద శిక్ష పడ్డ దాఖలాలు ఎక్కడా లేవు. హిందూ రాజులే హిందూ దేవాలయాలను కొల్లగొట్టిన సందర్భాలు కూడా కోకొల్లలు. ఈ దేశంలో దేవాలయాల విధ్వంసం ఓ కాదనలేని చారిత్రక సత్యం. ఇందుకు ఏ మతానికీ మినహాయింపు లేదు. అదే సమయంలో ఈ విధ్వంసాలు, మత విద్వేషాలు మధ్యయుగాల నాటి అజ్ఞానానికీ, అనాగరికానికీ, రాజ్యవిస్తరణ కాంక్షకూ ప్రతీకలు అనడం కూడా అంతే వాస్తవం. కానీ ఈ తరతరాల మూఢత్వాన్నీ మూర?త్వాన్నీ ఛేదించుకుని శాంతీ, సహజీవనం, సామరస్యాలను సాధించింది పరిణామం. వీటిని కాపాడు కోవడం, మరింత ముందుకు తీసుకుపోవడం నేటి ఆధునిక సమాజ లక్ష్యాలు కావాలి తప్ప, తిరోగమనంలోకి నడవడం కాదు కదా..?!

# రష్యాతో వెస్ట్ 'ప్రాక్సీవార్'



రష్యాతో పోరాడేందుకు పశ్చిమ దేశాలు ఉక్రెయిన్‌ను సాధనంగా ఉపయోగిస్తు న్నాయని బ్రిటీష్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ అంగీకరించారు. కీవ్‌ను సాయుధం చేయడంలో వెనుకడుగు వేయకూడదని ఆయన గట్టిగా కోరారు. గురువారం నాడు డైలీ టెలిగ్రాఫ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో.. ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడంలో సంకల్పం లేకపోవడాన్ని జాన్సన్ పాశ్చాత్య దేశాలను నిందించారు. సంభావ్య తీవ్రత గురించి ఆందోళనలను పక్కన పెట్టాలని నొక్కి చెప్పారు. "సమస్య తీవ్రతరం కావటం సమస్య కాదు. సమస్యల్లా తగినంత వేగంగా పెరగకపోవడమే. సకాలంలో తగినంత మద్దతు ఇవ్వకపోవటమే అసలు సమస్య అని చెప్పారు. 2023 చివరిలో, 2024 ప్రారంభంలో అమెరికా కాంగ్రెస్‌లో గ్రిడ్‌లాక్ కారణంగా కీవ్‌కు సహాయం అందకుండా నిరోధించబడింది. ఇది ఉక్రెయిన్‌కు ఒక పీడకల అని అన్నారాయన. బ్రిటీష్, ఫ్రెంచ్, అమెరికా దేశాలు తయారు చేసిన సుదూర క్షిపణులను ఉపయోగించి రష్యాలోకి లోతుగా ఉక్రేనియన్ దాడులను ఆమోదించడానికి మొదటి అయిష్టత కూడా ఇదే కోవకు చెందుతుందని జాన్సన్ పేర్కొన్నారు. జర్మనీ ఇప్పటికీ ఇటువంటి చర్య తీసుకోవడానికి సంకోచిస్తుందని ఆయన పేర్కొన్నారు.'ఇది దయనీయంగా ఉంది. దీనిని ఎదుర్కొందాం. మేము ప్రాక్సీ యుద్ధం చేస్తున్నాము. కానీ మా ప్రాక్సీలకు పని చేసే సామర్థ్యాన్ని మేము ఇవ్వడం లేదు. కొన్నేళ్లుగా మేము ఒక చేతిని వెనుక కట్టిపడేసి, ఒకే ఒక చేతితో పోరాడటానికి అనుమతిస్తున్నాము. ఇది క్రూరమైనది"అని జాన్సన్ పేర్కొన్నారు. బ్రిటీష్ మాజీ ప్రధాన మంత్రి ప్రకారం, పశ్చిమ దేశాలు నాటోలో కీవ్ చేరికపై పురోగతి సాధించాలి. రష్యాతో ప్రత్యక్ష వివాదంలోకి రాకుండా ఉక్రెయిన్‌కు వివిధ సైనిక, ఇతర సాధన సంపత్తి మద్దతును అందించాలి. ఎక్కువ డబ్బు పంపాలి. అదనంగా, రష్యా, ఉక్రెయిన్‌తో సహా అంతర్జాతీయ సమాజం, మనం ఎక్కడ ఈ విషయాన్ని ముగించాలనుకుంటున్నామో తెలుసుకోవాలి' అని జాన్సన్ పేర్కొన్నారు. మేము దానిని స్పష్టం చేసేంత వరకు మీరు రష్యన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను వెనక్కి తగ్గేలా ఒప్పించలేరు అని ఆయన పేర్కొన్నారు. 2022 వసంత కాలంలో ఇస్తాంబుల్‌లో ఉక్రెయిన్ శాంతి చర్చలను ముందుకు సాగకుండా జాన్సన్ చేశారని మాస్కో ఆరోపించింది. అతను కీవ్‌కు పోరాటం కొనసాగించాలని సలహా ఇచ్చారని పేర్కొంది. ఉక్రేనియన్ నాయకుడు వ్లాదిమిర్ జెలెన్స్కీకి సన్నిహిత సిబ్బంది జాన్సన్ పోషించిన ప్రభావవంతమైన పాత్రను అంగీకరిం చారు.ఉక్రేనియన్ సైన్యాన్ని తగ్గించడం, ప్రాదేశిక నష్టాలను వాస్తవికంగా గుర్తించడం వంటి రష్యా నిబంధనలకు కీవ్ ఎప్పటికీ అంగీకరించలేదని వాదిస్తూ, మాజీ ప్రధాన మంత్రి ఈ ఆరోపణను ఒక పచ్చి అబద్ధం అని ఖండించారు. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌ను ఆయుధంగా ఉపయోగి స్తున్నట్టు మాస్కో పదే పదే ఆరోపించింది. అయితే ఆయుధాల పంపిణీ యుద్ధం ఫలితాన్ని మార్చదని హెచ్చరించింది. విదేశీ-నిర్మిత దీర్ఘ శ్రేణి ఆయు ధాలను ఉపయోగించి రష్యాలో లోతైన దాడులను ఆమోదించడం సమస్య తీవ్రతరం అవుతుందని కూడా హెచ్చరించింది. కీవ్ అటువంటి అనేక దాడులు చేసిన తర్వాత, రష్యా తన తాజా ఒరెష్నిక్ మధ్యస్థ-శ్రేణి హైపర్సోనిక్ క్షిపణితో ఉక్రేనియన్ రక్షణ కేంద్రంపై దాడి చేయడం ద్వారా ప్రతీకారం తీర్చుకుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com